

మీరు కారులో ఇంధనం అయిపో యినట్లే మరియు మీరు దానిని మ ళ్లీ మళ్లీ నింపాల్సి వచ్చినట్లే, మీ అంకితభావం మరియు నిబద్ధత కా లక్రమేణా అయిపోతుంది మరియు దానికి నిరంతరం పునరుద్ధరణ అ వసరం.మీరు మళ్లీ మళ్లీ అంకితం చేయాలి మరియు తిరిగి అంకితం చేయాలి.తరచుగా ప్రజలు తమ అంకితభావాన్ని తేలికగా తీసుకుం టారు మరియు తరువాత మనస్సు డిమాండ్ చేయడం లేదా ఫిర్యాదు చేయడం ప్రారంభిస్తుంది. అంకిత భావం పూర్తి కానప్పుడు, అది గుస గుసలు మరియు ఫిర్యాదులకు దా రితీస్తుంది.పూర్తి అంకితభావం అ పారమైన ఉత్సాహాన్ని, ఉత్సాహా న్ని, నమ్మకాన్ని మరియు సవాలు ను తెస్తుంది మరియు అహంకారా నికి ఎటువంటి స్థలాన్ని ఇవ్వదు.

-గురు దేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ


# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 6 | శుక్రవారం | 7 నవంబర్ 2025 | పేజీలు : 04 వెల ₹5


## దేశవ్యాప్తంగా జాతీయగీతం ఉత్సవాలు

జాతీయ గీతానికి 150 ఏళ్లు

ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఉత్సవాలు

నేడు వేడుకలను ప్రారంభించనున్న ప్రధాని





దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు నవంబర్ 7 నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనుంది. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

వివరాలు 2వ పేజీలో



## తుపాకీ కాల్పుల కలకలం

హవేలిఘన్‌పూర్‌లో విచారణ చేపట్టిన పోలీసులు

02

# మనకు మిగిలింది ముచ్చటగా మూడురోజులే



### వాళ్లకు ఇప్పటికప్పుడు స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వాలి

- మనకు ఇక మిగిలింది మూడు రోజులే
- ప్రతి గంటనూ సద్వినియోగం చేయండి
- పోల్ మేనేజ్మెంట్ పై దృష్టి పెట్టాలి
- మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఇక్కడ కచ్చితంగా గెలవబోతున్నామని, అందువల్ల మెర్జీ కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరూ బూత్‌కు వచ్చి ఓటేసేలా చూసుకోవాలన్నారు.

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఇక్కడ కచ్చితంగా గెలవబోతున్నామని, అందువల్ల మెర్జీ కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఓటింగ్ శాతం పెరిగే లా ప్రతి ఒక్కరూ బూత్‌కు వచ్చి ఓటేసేలా చూసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజకవర్గంలోని పలు డివిజన్ల లో రోడ్‌షోలు నిర్వహించడంతోపాటు కార్నర్

మిగతా 2 లో

## మంత్రివర్గం వాయిదా

ఈ నెల 12వ తేదీకి ప్రభుత్వం వాయిదా

02



02

45మంది ప్రొఫెసర్లకు

## హైకోర్టు షాక్

ఆనాటి నియామకాలు చెల్లవంటూ హైకోర్టు తీర్పు



02

## డ్రగ్స్ ఓవర్ డోస్‌తో మృతి

రాజేంద్రనగర్‌లో విషాదం



02

## మూడ్రోజులు మందు బంద్

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో ఆంక్షలు



## బీహార్ తొలివిడత ప్రశాంతం

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

డిప్యూటీ సీఎం సిన్హా కారుపై దాడి

**ప్రజా దీవెన, పాట్నా :** దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో భాగంగా 121 స్థానాలకు

మిగతా 4 లో



## చేసింది చెప్పకుండా చెవులు కొరుకుతున్నారు

- జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం
- ఇందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాత్రా ఉంది
- ప్రచారంలో గత హామీలపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్
- సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదే
- ముస్లింలు కాంగ్రెస్‌కు ఇజ్జత్ అయితే.. మరి హిందువు
- మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కిషన్ రెడ్డి



03

గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు.



## మీకైతే పదివేల లోపే

### మీకు పదివేల లోపే ఓట్లు రాలుతాయి

### కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం సవాల్

02

కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి సవాల్ విసిరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసిన అభ్యర్థికి 25 వేల ఓట్లు వచ్చాయని, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో 25 వేలకు ఒక్క ఓటు తగ్గకుండా తీసుకువస్తే.. మీరేం చెబితే అందుకు తాను సిద్ధం అని చెప్పారు.




04

## అగ్రరాజ్యంలో అస్తవ్యస్తం

- సంక్షోభంలో లక్షలాది అమెరికలన్ జీవితాలు
- 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాల రద్దు

అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఈ షట్‌డౌన్ దేశంలోని పలు విమానాశ్రయాలపై తీవ్ర ప్రభావం పడిన విషయం తెలిసిందే.



## ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై ముసలం

### ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు

ముస్లింల పట్ల బెదిరింపు ధోరణితో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని, అతనిపై చర్య తీసుకోవాలని బీఆర్కే భవన్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ మైనార్టీ నేతలు కలిసి ఫిర్యాదు చేశారు.

.. వివరాలు 2లో



# 12న కేబినేట్ భేటీ వాయిదా

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** నేడు జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ నెల 12వ తేదీన తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. హైకోర్టు తీర్పు కారణంగా వాయిదా పడిన స్థానిక ఎన్నికలపై చివరిసారిగా జరిగిన కేబినెట్‌లోనూ క్లారిటీ రాలేదు. నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని ఈ నెల 12వ తేదీకి ప్రభుత్వం వాయిదా వేసింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తున్నట్టు గత కేబినెట్ సమావేశం సందర్భంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 21(3)ని తొలగించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

# తెలంగాణ వర్సిటీలో 45మంది ప్రొఫెసర్లకు షాక్

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ యూనివర్సిటీలో 2012 నాటి నియామకాలు చెల్లవని హైకోర్టు తన తుది తీర్పులో స్పష్టం చేసింది. 2012లో జారీ చేసిన నోటిఫికేషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపి.. ఈ తీర్పును వెలువరించింది. ఈ తాజా తీర్పు కారణంగా 45 మంది ప్రొఫెసర్లు.. తమ ఉద్యోగాలను కోల్పోయినట్లు అవుతుంది. అయితే కొత్త నోటిఫికేషన్లు జారీ చేసుకో వచ్చంటూ తెలంగాణ యూనివర్సిటీకి ఈ సందర్భంగా హైకోర్టు స్పష్టం చేసింది. 2012లో 91 పోస్టులకు తెలంగాణ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2012లో విడుదలైన సదరు నోటిఫికేషన్‌లో చేర్చాల్సిన పోస్టులు చేర్చక పోవడం.. అలాగే చేర్చకూడని పోస్టులు చేర్చారంటూ పలువురు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. నేపథ్యంలో దాఖలపై పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘ విచారణ చేపట్టింది. గురువారం తన తుది తీర్పును హైకోర్టు వెలువరించింది. మరోవైపు.. స్జబెక్టుల రోస్టర్ పాయింట్లు మారిపోయాయని ఈ సందర్భంగా హైకోర్టు దృష్టికి పిటిషనర్లు తీసుకు వెళ్లారు.

# డ్రగ్స్ ఓవర్ డోస్‌తో వ్యక్తి మృతి

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** డ్రగ్స్ భూతం యువతను పట్టిపీడిస్తోంది. ఎంతో భవిష్యత్తు ఉన్న అనేక మంది డ్రగ్స్ భూతానికి బలైపోతున్నారు. తమ బంగారు భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు శోకాన్ని మిగులుస్తున్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో తరచుగా డ్రగ్స్ పట్టుబడటం కూడా తీవ్ర కలకలం రేపుతోంది. పోలీసులు అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఏదో ఒక విధంగా సిటీలోకి డ్రగ్స్ ఎంటరవుతూనే ఉంది. తాజాగా డ్రగ్స్ తీసుకుని ఓ వ్యక్తి మరణించడం సంచలనంగా మారింది. డ్రగ్స్ ఓవర్ డోస్‌తో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. రాజేంద్రనగర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. మొబైల్ రిపేర్ బిజినెస్ చేస్తున్న అలీ డ్రగ్స్‌కు బానిసగా మారాడు. డ్రగ్స్ తీసుకోకుండా ఉండలేని పరిస్థితికి వచ్చాడు. ఈ క్రమంలో నిన్న ఒక అపార్ట్‌మెంట్‌లో అలీ డ్రగ్స్ సేవించాడు. అయితే డ్రగ్స్ ఓవర్ డోస్‌గా తీసుకోవడంతో అలీ ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలిసిన వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు అలీకి డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చింది?... ఎవరి దగ్గర తీసుకున్నాడు? అలీకి డ్రగ్స్‌ను ఎవరు విక్రయించారు? అనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# మూడ్రోజుల పాటు మందు బంద్



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్‌లో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయి. నవంబర్ 9 సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు, బార్లు మూసివేయనున్నారు. అలాగే ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు నవంబర్ 14న ఉదయం 6 గంటల నుంచి లెక్కింపు పూర్తయ్యే వరకు, అవసరమైతే రిపోల్ రోజు కూడా వైన్ షాప్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 20 ప్రకారం అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం.. సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రాంతాల్లో ఉన్న అన్ని వైన్ షాపులు, టాడీ దుకాణాలు సహా రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు, స్టార్ హోటల్స్, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లు మూసివేయనున్నారు. ఈ ఆదేశాలు 9 సాయంత్రం 6 గంటల నుండి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు, అవసరమైతే రిపోల్ రోజు కూడా ఆంక్షలు కొనసాగుతాయి. ఈ ఆదేశాలు ప్రజాప్రతినిధుల చట్టం 1951 లోని సెక్షన్ 135-ప్రకారం జారీ చేయబడ్డాయని కమిషనర్ అవినాష్ మోహంతీ తెలిపారు.

# ఎస్వీ యూనివర్సిటీలో ర్యాగింగ్ వ్యవహారం

## సైకాలజీ ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డిపై సస్పెన్షన్ వేటు

**తిరుపతి :** తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ర్యాగింగ్ వ్యవహారం సైకాలజీ ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డిపై సస్పెన్షన్ వేటుకు దారితీసింది. విద్యార్థినుల ఫిర్యాదుపై యాంటీ ర్యాగింగ్ కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. ఆ నివేదిక ఆధారంగా విశ్వనాథరెడ్డిని తాత్కాలికంగా విధుల నుంచి తొలగిస్తూ వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి నుంచి తుది ఆదేశాలు అందిన తర్వాత తదుపరి చర్యలకు ఉపక్రమిస్తామని పేర్కొన్నారు. విశ్వనాథరెడ్డి తమను ఇంట్రాక్షన్ సెషన్ పేరుతో ర్యాగింగ్ చేయించారని.. సైకాలజీ మొదటి సంవత్సరం విద్యార్థినులు ఈనెల 3న లిఖిత పూర్వకంగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. బాధిత విద్యార్థినులు వారి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నేతలతో కలిసి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. తమకు రక్షణ కల్పించాలని, తక్షణమే సైకాలజీ ప్రొఫెసర్ విశ్వనాథ్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. యూనివర్సిటీలో చదవలేమని, కొన్ని సంఘ విద్రోహశక్తులు ప్రేరేపించే రీతిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు టీసీలు ఇస్తే వెళ్లిపోతామని పేర్కొన్నారు. వర్సిటీ ఆవరణలో, వసతి గృహాల్లో కొందరు కావాలనే తమను ఏడిపిస్తున్నారని, ర్యాగింగ్ అంశంలో వెనక్కి తగ్గాలంటూ బెదిరిస్తున్నారని వాపోయారు.

# మనకు మిగిలింది ముచ్చటగా మూడురోజులే

మొదటి పేజీ తరువాయి

సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలువబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. మంత్రులు, పార్టీ నాయకులు అందరూ మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారానికి గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సూచించారు. మంత్రులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రోజుకో సర్వేను వదులుతూ ప్రజలను, ఓటర్లను బీఆర్ఎస్ సోషల్ మీడియా గందరగోళానికి గురి చేసేందుకు ప్రయత్నిస్తోందని, ఫీల్డ్ లో కాంగ్రెస్ కు బలం ఉందని, నవీన్ యాదవ్ మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని గ్రౌండ్ రిపోర్టులు



చెబుతున్నాయని అన్నారు. ప్రచారానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉందని, ప్రతి గంటనూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఓటరుకు మన వాయిస్ చేరాలని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేర్చే బాధ్యతను మంత్రులు, పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజుల్లో పోల్ మేనేజ్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటి వరకు సాగిన ప్రచారంపై రివ్యూ చేశారు. ఈ సెగ్మెంట్ లో పోలింగ్ పర్సంటేజీ పెంచడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం ఈ రివ్యూలో సూచించినట్టు సమాచారం. ఇక్కడ మొత్తం 4,01,365 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2,08,561మంది, మహిళలు 1,92,779 మంది, ఇతరులు 25 మంది ఉన్నారు. వీళ్లంతా 139 పోలింగ్ కేంద్రాల్లోని 407 పోలింగ్ బూత్ లలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇక్కడ చాలా తక్కువగా పోలింగ్ శాతం నమోదవుతోంది. ఇక్కడ 2009 లో 52.76శాతం , 2014లో 50.18, 2018లో 45.59 2023లో 47.49 శాతం పోలింగ్ నమోదవుతోంది. దానిని పెంచడం, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రం వరకూ వచ్చేలా చర్యలు తీసుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం చెప్పినట్టు సమాచారం. దీంతో పాటు బస్తీల వారీగా పరిస్థితిని కూడా సీఎం సమీక్షించినట్టు తెలుస్తోంది.



# మీకైతే పదివేల లోపే

## మీకు పదివేల లోపే ఓట్లు రాలుతాయి ● కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం సవాల్

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి సవాల్ విసిరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేసిన అభ్యర్థికి 25 వేల ఓట్లు వచ్చాయని, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో 25 వేలకు ఒక్క ఓటు తగ్గకుండా తీసుకువస్తే.. మీరేం చెబితే అందుకు తాను సిద్ధం అని చెప్పారు. 25 వేల ఓట్లు బీజేపీ అభ్యర్థికి రాకపోతే.. తాను చెప్పింది చేయడానికి కిషన్ రెడ్డి సిద్ధమా? అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పదివేల లోపే బీజేపీకి ఓట్లు వస్తాయని పొన్నం ప్రభాకర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్ గూడలో ప్రచారంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 'మా అభ్యర్థి యువకుడు, స్థానికుడు, ఉత్సాహవంతుడు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి అవకాశం ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. గతంలో అధికారంలో ఉండి కూడా అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు మావైపు ఉన్నారు. మేము అధికారంలోకి వచ్చి అందించిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తరఫున సానుకూలంగా ఉన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని అభివృద్ధి చేయించు కుంటున్నారో.. ఇక్కడి ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధి చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ పెన్షన్లు ఇచ్చిన నిధులను కూడా లెక్క చెబితే.. అది అభివృద్ధి అవుతుందా?. అభివృద్ధి చేయడం అంటే ఇన్ఫ్రాస్టక్చర్ పరంగా డెవలప్ చేయడం. ఈ రెండు నెలల్లోనే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా 2500 కోట్ల అభివృద్ధి పనులను చేశామని అన్నారు. 'దివంగత మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్ తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదు. ఇక మా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇక్కడ సమస్యలను రిప్రెంటేషన్ చేయడంలో విఫలమయ్యాడు. భవిష్యత్తులో జూబ్లీహిల్స్ సంబంధించిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కిషన్ రెడ్డికి సహకరించింది. అందుకే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గురుదక్షిణగా బీజేపీ అభ్యర్థిని బీఆర్ఎస్కు తాకట్టు పెట్టాడు. మీ ప్రచారం సరళి చూసిన ప్రజలు మీ సొంత ఎమ్మెల్యే రాజాసింగ్ బీఆర్ఎస్ పార్టీకి లొంగిపోయారని అంటున్నారు. బీఆర్ఎస్, బీజేపీలో మీ ఓటు ఎటు వేసిన సరే అనే ప్రవర్తన కనిపిస్తుందని ప్రజలే అంటున్నారు. మీరు కేంద్ర మంత్రిగా ఉన్నారు.. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నారు. ఈ శాసనసభ నియోజకవర్గంలో కూడా మీ పార్లమెంట్ పరిధిలోకే వస్తది. మరి నా చాలెంజ్ కు కిషన్ రెడ్డి సిద్ధమా?. ప్రజల స్పందన చూస్తే కచ్చితంగా మెజారిటీతోనే జూబ్లీహిల్స్ గెలవబోతున్నాం' అని మంత్రి పొన్నం ధీమా వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై ముసలం

## ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ముస్లింల పట్ల బెదిరింపు ధోరణితో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని, అతనిపై చర్య తీసుకోవాలని బీఆర్కే భవన్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసిన శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, మహ్మద్ షకీల్, బీఆర్ఎస్ నేతలు ప్లలె రవికుమార్, కిశోర్ గౌడ్, సల్మాన్‌ఖాన్‌తో పాటు ఇతర బీఆర్ఎస్ మైనార్టీ నేతలు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలపై జరుగుతున్న దాడులు, ముస్లింలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. తక్షణమే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డిని కోరారు. ముస్లింలపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఈవో సుదర్శన్ రెడ్డికి వేర్వేరుగా బీఆర్ఎస్ ముఖ్య నేతలు, మైనార్టీ నేతలు ఫిర్యాదు చేశారు.



# దేశవ్యాప్తంగా జాతీయగీతం ఉత్సవాలు

## జాతీయ గీతానికి 150 ఏళ్లు

## ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఉత్సవాలు

## నేడు ఢిల్లీలో వేడుకలను ప్రారంభించనున్న ప్రధాని



**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనుంది. భారతదేశ స్వాతంత్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు నవంబర్ 7 నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నా యి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్ర మానికి హాజరుకానున్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు.

# తుపాకీ కాల్పుల కలకలం

## హవేలిఘన్‌పూర్‌లో విచారణ చేపట్టిన పోలీసులు



**ప్రజా దీవెన, మెదక్ :** ఇద్దరి మధ్య నెలకొన్న భూవివాదం.. ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. పంట కోసేందుకు సిద్ధమైన రైతును అడ్డుకునేందుకు ప్రత్యర్థి డమ్మీ తుపాకీతో బెదిరింపులకు గురి చేశాడు. ఈ ఘటన మెదక్ జిల్లా పరిధిలోని హవేలిఘన్‌పూర్ గ్రామ పరిధిలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. ఎల్లం అనే రైతు తన వరి పంటను కొసేందుకు సిద్ధమయ్యాడు. అయితే హైదరాబాద్‌కు చెందిన హరినాథ్ అనే వ్యక్తి తన అనుచరులతో ఆ పొలం వద్దకు చేరుకున్నాడు. పంట కోసేందుకు వీల్లేదని, ఈ భూమి తనదని డమ్మీ తుపాకీతో ఎల్లంను బెదిరించాడు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన ఎల్లం పోలీసులకు సమాచారం అందించాడు. పొలం వద్దకు చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. హరినాథ్ వద్ద ఉన్న డమ్మీ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ భూవివాదం కోర్టులో ఉందని, వరి పంటను కోసేందుకు ఎల్లం కోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఐసీఏఆర్-ఐఐఆర్ఆర్ సమావేశం విజయవంతం

- 5 కీలక ఒప్పందాలు
- వరి పరిశోధన ఫలితాల వాణిజ్యీకరణ దిశగా ముందడుగు



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఉన్న ప్రఖ్యాత భారతీయ వరి పరిశోధన సంస్థ (ఐసీఏఆర్-ఐఐఆర్ఆర్) గురువారం నిర్వహించిన పరిశ్రమల సమావేశం 2025 విజయవంతమైంది. ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధి చేసిన సాంకేతిక పరికరాలను వాణిజ్యపరంగా అందించే దిశగా ముందడుగు పడింది. ఈ సందర్భంగా ఐదు లైసెన్సు ఒప్పందాలు ప్రైవేటు సంస్థలతో కుదిరాయి. ఇందులో ఐదు ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. వరికి సంబంధించిన పరిశోధనలు, సాంకేతికతలకు సంబంధించిన ఈ ఒప్పందాలు ముఖ్యంగా డీఆర్ఆర్ధాన్యం 48, డీఆర్ఆర్ హెచ్ 6, నేల పరీక్ష సరంజామాలకు సంబంధించినవిగా ఉన్నాయి. సంస్థ సంచాలకులు (డైరెక్టర్) డా. ఆర్. ఎం. సుందరం స్వాగత ఉపన్యాసంలో ఐఐఆర్ఆర్ సాధించిన ప్రధాన విజయాలను, సాంకేతిక పరికరాల వాణిజ్యీకరణ దిశగా చేపట్టిన చర్యలను వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డి. కె. యాదవ, వ్యవసాయ శాఖ ఉప మహానిర్దేశకులు (డీడీజీ-పంట శాస్త్రం), సంస్థ నిరంతరంగా నిర్వహిస్తున్న ఈ సమావేశం వల్ల కలుగుతున్న సానుకూల ప్రభావాన్ని ప్రశంసించారు. అలాగే ఐసీఏఆర్ యొక్క కృషి నవీకరణ కార్యక్రమం (అగ్రిఇన్నోవేట్) మరియు సాంకేతిక పరిజ్ఞానం వాణిజ్యీకరణలో జరుగుతున్న విస్తృత ప్రయత్నాలను గురించి మాట్లాడారు. డా. ఎస్. కె. ప్రధాన్, సహాయ మహానిర్దేశకులు (ఏడీజీ-ఎఫ్ఎఫ్‌సీ), విపణి (మార్కెట్) అవసరాలకు అనుగుణంగా బలమైన ఉత్పత్తి రూపురేఖలు (ప్రొఫైల్స్) అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. డా. శివ్ దత్, ప్రధాన శాస్త్రవేత్త (ఐపీఅండ్ టీఎం), వ్యవసాయ పరిశోధన-సాంకేతిక బదిలీలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యాల ప్రాధాన్యతను ప్రముఖంగా తెలిపారు. ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు డా. ఎస్. వి. సాయి ప్రసాద్, డా. ఎంబిబి ప్రసాద్ బాబు, డా. సి కన్నన్ వరి రకాలు/సంకర వంగడాలు, పంట ఉత్పత్తి-రక్షణ సాంకేతికతలు, సాంకేతికత అందుబాటు విధానాలను వివరించారు. ఈ సమావేశంలో 70కి పైగా విత్తన సంస్థలు, పెట్టుబడి పరిశ్రమలు, నూతన సంస్థలు (స్టార్టప్‌లు), యువ పారిశ్రామికవేత్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రైవేటు రంగ నిపుణులు జన్యుమార్పు (జనోమ్ ఎడిటింగ్), నకిలీ కాటుక (ఫాల్స్ స్మట్), గోధుమ మచ్చ (బ్రౌన్ స్పాట్) వంటి ప్రధాన రంగాల్లో ఐఐఆర్ఆర్ చేస్తున్న పరిశోధనలను మెచ్చుకున్నారు.

# తల నరుక్కుంటా.. కానీ, ఆ టోపీ పెట్టుకోను

**నేను హిందువును.. ఇతర మతాలను కించపర్చను**

**మాగంటి గోపీనాథ్ చావుకు కేటీఆరే కారణం**

**కవిత... మీ తండ్రి వద్దకు పోయి అప్పుడప్పుడు బాగోగులు చూసుకో**

**బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం సాయంత్రం బోరబండ డివిజన్లో బీజేపీ అభ్యర్థి విజయాన్ని కోరుతూ సంజయ్ ప్రచార ర్యాలీ నిర్వహించారు. భారీ సంఖ్యలో బీజేపీ శ్రేణులు తరలివచ్చారు. సంజయ్‌తో పాటు ప్రచార ర్యాలీలో ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్సీ కొమురయ్య, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మేం మీటింగ్ పెట్టుకుంటే ఎవరికెందుకు నొప్పి? మా ప్రచారం ర్యాలీకి అనుమతి ఇచ్చి రద్దు చేస్తారా..? పాతబస్తీలోనే సభ పెట్టి సత్తా చూపినం.. ఈ బోరబండ మాది. బరాబర్ సభ పెడతం. కాషాయ జెండాను రెపరెపలాడిస్తామని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ముస్లింల లెక్క టోపీ పెట్టుకున్నారు.. నమాజ్ పేరుతో డ్రామాలాడుతున్నారు. నేను అట్లాంటి పని చేయను. ఎందుకంటే నేను హిందువును. ఇతర మతాలను గౌరవిస్తా తప్ప కించపర్చను. ముస్లింలలెక్క టోపీ పెట్టుకునే పరిస్థితే వస్తే తల నరుక్కుంటా అంటూ సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పెద్ద మూరుడు.. ఆయన కొడుకు ఇంకా మూరుడు. ఈ మధ్య జనతా గ్యారేజ్ డైలాగ్ కొడుతున్నడు. మూడేళ్ల తరువాత కేసీఆర్ బయటకు వస్తడట.. సీఎం అవుతాడట.. జనం చస్తుంటే మాత్రం రాడు.. రైతులు అల్లాడుతుంటే రాడు.. యాక్సిడెంట్స్ అయి ప్రజలు చనిపోతుంటే రాడు.. ఇక మళ్లీ సీఎం ఎక్కడైతడు. అసలు కేటీఆర్‌కు ఆయన తండ్రి కేసీఆర్ మళ్లీ సీఎం కావాలనే ఆశ లేనేలేదు.. తండ్రిని పక్కకుతోసి ఎప్పుడెప్పుడు సీఎం కావాలని కేటీఆర్ చూస్తున్నాడని సంజయ్ అన్నారు. కవితకు సంజయ్ ఓ సూచన చేశారు. మీ అన్న, మీ బావ, మీ బాబాయి కొడుకుతో జాగ్రత్త. అప్పుడప్పుడు కేసీఆర్ దగ్గరకు వెళ్లి బాగోగులు చూసుకో.. అంటూ సూచించారు. ఈ రెండేళ్లలో కేసీఆర్, ఆయన కొడుకు ఎన్నడైనా వచ్చారా..? ప్రజలు అల్లాడుతుంటే ఓదార్చింది మేము.. రైతుల బాధను పంచుకుంది మేము. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలిచ్చే తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కనువిప్పు కావాలని బండి సంజయ్ అన్నారు. మాగంటి గోపీనాథ్ చావుకు కేటీఆరే కారణం.. గోపీనాథ్ తల్లి చెప్పిన మాట ఇది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే గోపీనాథ్ చావుపై సమగ్ర విచారణ జరిపించాలని సంజయ్ అన్నారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగితే రూ. 9వేల కోట్లపైనే సీబీఐ విచారణ ఎందుకు కోరినట్లు? రూ.లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సంజయ్ ప్రశ్నించారు. లక్ష ఓట్లకోసం ఒవైసీతో కలిసిన కాంగ్రెస్‌కు.. అజహరుద్దీన్ చేత వక్రతుండ అని గణేష్ మంత్రం చదవించే దమ్ముందా? ఒవైసీ సోదరులను భాగ్యలక్ష్మి టెంపుల్‌కు తీసుకుపోయి బొట్టు పెట్టించి అమ్మవారి పాట పాడించే దమ్ముందా? అంటూ సంజయ్ కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు. జూబ్లిహిల్స్ హిందువులారా.. 70శాతం ఓట్ల సత్తా ఏందో చూపించండి.. బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి అంటూ బండి సంజయ్ కోకారు.

# చేసింది చెప్పకుండా చెవులు కొరుకుతున్నారు

**ఇందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాత్రా ఉంది**

**ప్రచారంలో గత హామీలపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్**

**సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదే**

**ముస్లింలు కాంగ్రెస్‌కు ఇజ్జత్ అయితే..మరి హిందువులో**


**మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కిషన్ రెడ్డి**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లో 6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోస్ట్ ను కూడా కిషన్ రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్లో పెట్టారు. 'ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటావు, మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డి? మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవు. ఎన్నాళ్లు మజ్లిస్‌ను భుజాన ఎక్కించుకోని తిరుగుతావో తిరుగు. ప్రజలే నీకు గట్టి బుద్ధి చెబుతారని అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఓటు వేయక పోతే సన్న బియ్యం, ఫ్రీ బస్ ఆగిపోతుంది అని సీఎం అన్నారు.. సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వానిదే సింహభాగం.. ఏ విధంగా సీఎం ఆపుతారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సకల సమస్యలకు పరిష్కారం ఫ్రీ బస్సు అనే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన నిధులను, వచ్చిన సంస్థల వివరాలు కిషన్‌రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో బీబీనగర్ ఎయిమ్స్ భవనాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వెల్లడించారు. 2 వందల బస్తీ దవాఖానలు కేంద్రం సహకారంతో నడుస్తున్నాయి. కేసీఆర్ పేరు మార్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 101 అభివృద్ధి కార్యక్రమాలు హైద్రాబాద్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి స్థాయికు దిగజారి నేను అడ్డుకుంటున్నాను అని మాట్లాడుతున్నారు. మెట్రో గురుంచి కూడా మాట్లాడుతున్నారు.. ఎల్ అండ్ టి మేము చేయలేము అంటుంది? ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలి? కొత్త డిపిఆర్ కేంద్రానికి ఇవ్వాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ బిడ్డగా నా నియోజక వర్గం అభివృద్ధి కోరుకుంటా.. బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం మా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాను.. వివిధ అంశాల పై కేసీఆర్‌కు 40 లెటర్లు రాశాను.. స్పందించలేదు.. అలాంటి వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.. హైద్రాబాద్ లో డిఫెన్స్ మీద లక్ష 40 వేల కోట్లు ఖర్చు పెట్టింది కేంద్రం.. అని వెల్లడించారు. పత్తి రైతులు ఆందోళన చెందొద్దు? మార్చి వరకు పత్తి కొంటాం.. కాంగ్రెస్ పార్టీవి కూడా చాలా సార్లు డిపాజిట్ రాలేదు.. జూబ్లీహిల్స్ నాకు తెలుసు? అక్కడి ప్రజలు ఓటు వేసేది.. కౌంటింగ్ రోజు తెలుస్తుంది ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి.. రేవంత్ రెడ్డి మాటలను సిరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఆయన మాట్లాడుతూ పోతుంటారు మనం వింటూ పోవాలి.. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్ట్ మీద సిబిఐ దర్యాప్తు జరపాలి అని మేము అడుగుతున్నాం.. హై కోర్టులో కేసు నడుస్తుంది.. నేను కూడా ఢిల్లితో మాట్లాడతా.. ఢిల్లి స్థాయిలో ఒప్పందం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు జరిగింది. రేవంత్‌ను సీఎంగా కొనసాగించాలని రాహుల్‌కు ఇష్టం లేదని కేటీఆర్ అంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# డీఎస్పీలకు శిక్షణ కార్యక్రమం

**ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** గ్రూప్1లో ఎంపికైన 115 మంది డీఎస్పీలకు ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. గురువారం ఉదయం డీజీపీ శివధర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీజీపీఏకు చేరుకున్న డీజీపీకి టీజీపీఏ డైరెక్టర్ అభిలాష బిస్త్ గౌరవ వందనంతో స్వాగతం పలికారు. రాజేంద్రనగర్‌లోని టీజీపీఏలో ప్రొబేషనరీ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 115 మందితో ఇదే అతిపెద్ద డీఎస్పీ బ్యాచ్ అని అన్నారు. ఈ 10 నెలలు చాలా కష్టంగా ఉంటుందని.. అన్నింటినీ ఎదుర్కొని సమర్థవంతంగా నిలుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పోలీస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజల హృదయాలు గెలవగలగాలని నిర్దేశించారు. కొత్తగా రిక్రెట్ అయిన మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ట్రైనింగ్‌లో స్నేహపూర్వకం గా ఉంటూ.. ఒకరికి ఒకరు తోడ్పాటు అందించుకోవాలని సూచించారు. ఇంటెగ్రిటీ, ఎంపథీ, ప్రొఫెషనల్ ఎక్సలెన్స్.. ఈ మూడు ముఖ్యంగా గుర్తించుకోవాలని అన్నారు. ఈ వంద మంది ట్రైనింగ్‌లోనే కాదు.. బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా కాంటాక్ట్‌లో ఉండాలని తెలిపారు. పోలీసింగ్‌కు నెట్వర్క్ చాలా ముఖ్యమని ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రాణం తీసిన బీడీ.. వృద్ధుడి బలి

**మంటలు అంటుకుని వ్యక్తి దుర్మరణం**

**ప్రజా దీవెన, నిర్మల్ :** ఓ వృద్ధుడి ప్రాణాలను బీడీ బలి తీసుకుంది. మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యాడు. ఈ దారుణ ఘటన నిర్మల్ జిల్లాలోని దండేపల్లి మండ పరిధిలోని తళ్లపేట గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తళ్లపేట గ్రామానికి చెందిన నాగయ్య(55) తన భార్య, కుమారుడు, కోడలితో కలిసి నివాసం ఉంటున్నాడు. అయితే బుధవారం రాత్రి తన గదిలో నాగయ్య ఒంటరిగా నిద్రించాడు. బీడీ తాగే అలవాటు ఉండడంతో.. అర్ధరాత్రి వేళ వెలిగించాడు. దాన్ని ఆర్పేయకుండానే నిద్రలోకి జారుకున్నాడు. మంటలు మంచానికి అంటుకున్నాయి. దీంతో క్షణాల్లోనే బెడ్‌షీట్లకు మంటలు వ్యాపించి, నాగయ్య సజీవ దహనమయ్యాడు. కాలిన వాసన రావడంతో కుమారుడు, కోడలికి మెలకువ వచ్చింది. అప్పటికే మంటల్లో కాలిపోయిన నాగయ్యను బయటకు లాగారు. కానీ అప్పటికే ప్రాణాలొదిలాడు. మృతుడి భార్య రాణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# డ్రగ్, గన్ కల్చర్ తెచ్చిందే కేటీఆర్



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి పెట్టే ఇబ్బందుల కారణంగానే పారిశ్రామిక వేత్తలు తెలంగాణ వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు తెలంగాణలో డ్రగ్, గన్ కల్చర్ తెచ్చిందే కేటీఆర్ అని ఆరోపించారు. పారిశ్రామిక వేత్తలు తెలంగాణ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గురువారం (నవంబర్ 6) జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ఓట్ల కోసం ఇచ్చిన వాగ్దానాలు, లక్షలాది కోట్ల బాకీల సంగతి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బంది కరంగా ఉన్నప్పటికీ గడిచిన 20 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదన్న తుమ్మల.. పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు రోజుకొకరు తెలంగాణకు వస్తున్నట్లు చెప్పారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. పలు ఫిర్యాదులు రావడంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఎపిలో ఇప్పటికే పెద్ద ఎత్తున సోదాలు సాగాయి. ఈ క్రమంలో నగరంలోని మూసాపేట్, కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో డాక్యుమెంట్స్ రైటర్స్ లేనిదే రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరగట్లదవే వరుస ఫిర్యాదుల నేపథ్యంలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించినట్టు తెలిపారు హైదరాబాద్ ఏసిబి డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి.. ప్రజల నుంచి వచ్చిన కంప్లైంట్ లకు బలం చేకూరే విధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు చేసే సమయంలో 15మందికి పైగా డాక్యుమెంట్ రైటర్స్ ఆఫీస్‌లోనే స్లాట్ బుకింగ్ కన్నా పదుల లంఖ్యలో ఎక్కువ డాక్యుమెంట్స్‌తో ఉండడంపై అధికారులు దృష్టి పెట్టారు. ఒక డాక్యుమెంట్ రైటర్ వద్ద దొరికిన 10వేల రుపాయలు ఎక్కడి నుంచి వచ్చాయో అన్నకోణంలో దర్యాప్తు చేస్తున్నామని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్స్ ఉండడంపై జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామన్నారు.

# విషాహారంత తిని 140 గొర్రెలు మృతి



**ప్రజా దీవెన, నల్లగొండ** నల్లగొండ జిల్లా వేములపల్లిలో దారుణం జరిగింది. మేత మేస్తూ అకస్మాత్తుగా సుమారు 140 గొర్రెలు మృతి చెందాయి. పొలంలో గొర్రెలు ఎక్కడిక్కడ ఉన్నచోటనే మృత్యువాత పడ్డాయి. చనిపోయిన గొర్రెలు సూర్యాపేట జిల్లా పెనుపాడు మండలం అనంతారం, అన్నారం, దోసపాడు గొర్రెల కాపరులకు చెందినవి. గురువారం ఉదయం పొలంలో మేత మేస్తుండగా..గొర్రెలన్నీ ఒక్కసారిగా ఉన్నచోటనే చనిపోయాయి. ఈ ఘటనలో గొర్రెల కాపరులు ఆందోళన చెందారు..ఒక్కొక్కటిగా చూస్తుండగానే 140 గొర్రెలు చనిపోవడంతో లబోదిబోమంటున్నారు. ఘటనా స్థలానికి వచ్చిన పశుసంవర్ధక శాఖ అధికారులు మృతి చెందిన గొర్రెలను పరిశీలించారు. విష ఆహారం తినడం వల్లనే గొర్రెలు మరణించినట్టు భావిస్తున్నారు అధికారులు. మరణించిన గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించనున్నారు అధికారులు.



# అమెరికాలో ట్రంప్‌కు వ్యతిరేక పవనాలు!

ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక ఏడాదిలోనే వపరీతమైన వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. తమ దేశంలోనే గాకుండా ప్రపంచం యావత్తు ఇప్పుడు ట్రంప్ తీరుపై మండిపడుతోంది. పెద్దన్న పాత్రలో ప్రపంచానికి మేలు చేయడం, దేశీయంగా ఆదరణ పొందడంలో ట్రంప్ విఫలమ్యారు. అంతేకాదు ప్రతి ఒక్కరూ ట్రంప్ దిగిపోవాలనే కోరుకుంటున్నారు. ముఖ్యంగా స్థానికంగా అమెరికా ప్రజలు కూడా ట్రంప్ తీరుపై ఆగ్రహంతో రగిలిపో తున్నారు. అందుకు తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ప్రపంచాన్ని పలు రకాలుగా బెదిరిస్తూ, వీరంగాలు వేస్తున్న డోనాల్డ్ ట్రంప్‌కు జోహ్రాన్ మమ్దానీ విజయం నైతికంగా పెద్ద ఎదురుదెబ్బ. అంతేగాకుండా రాజకీయంగా ఘాటైన హెచ్చరికగా కూడా చూడాలి. జాత్యహంకార హుంకరింపులను, వర్ణ వివక్షలను అధిగమించి ఆసియా, ఆఫ్రికా సంతతికి చెందిన అమెరికా పౌరులు ప్రతిష్ఠాత్మక స్థానిక ఎన్నికల్లో ఓటర్ల హృదయాలను చూరగొనడం అపూర్వమే గాకుండా, అద్వితీయంగానూ గుర్తించాలి. న్యూయార్క్, వర్జీనియా, న్యూజెర్సీల్లో డెమాక్రట్లు గెలవడం ట్రంప్ చాపకింద నీరు చేరించదనే చెప్పలి. వివిధ కీలక పదవులను గెలుచుకొని వీరుచరిత్రను సృష్టిం చడం కన్నా ట్రంప్‌కు సవాల్ విసిరారని చెప్పాలి. న్యూయా ర్క్ మహా నగర మేయర్ పదవికి హోరాహోరీగా జరిగిన పోరులో జోహ్రాన్ మమ్దానీ అద్వితీయ విజయం సాధించా రు. వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి గజాలా హష్మీ ఎన్నికయ్యారు. సిన్ సినాటీ మేయర్ పదవికి ఆఫ్తాబ్ పురే వాల్ రెండోసారి ఎన్నికై రికార్డు సాధించారు. అందులోనూ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సవతి తమ్ముడు కోరీ బౌమా న్‌ను ఆయన చిత్తుగా ఓడించడం మరో విశేషం. వీరందరూ డెమొక్రాట్ అభ్యర్థులు కావడం ఇంకో విశేషం. అమెరికా స్థానిక ఎన్నికల్లో డెమాక్రట్ల విజయం ట్రంప్ పాలనాతీరుపై ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహానికి నిదర్శనగంఆ చూడాలి. ఈ విజయ పరంపరలో న్యూయార్క్ ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ మహా నగరాల్లో అగ్రస్థానంలో నిలిచే న్యూయార్క్ మేయర్ పదవిని పిన్నవయస్కుడైన ముమ్దానీ చేజిక్కించు కోవడం ఓ చరిత్ర అయితే..అతను ట్రంప్‌కు సవాల్ విసర డం మరో చరిత్రగా గుర్తించాలి. దేశాధ్యక్షుడయిన ట్రంప్ వ్యతిరేక ప్రచారం చేసినా అతడు ధిక్కరించి నిలిచాడు. మాజీ గవర్నర్ ఆండ్రూ కూమో, రిపబ్లికన్ కర్టిస్ స్లీవాలను మట్టి కరిపించారు. బహుళజాతులతో కూడిన సుమారు 90 లక్షల జనాభా, 254 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్‌తో కూడిన న్యూయార్క్ నగర మేయర్ పదవి అమెరికా రాజకీయాల్లో కీలక స్థానం ఆక్రమిస్తుంది. ఆ నగర మేయర్లు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉంటారు. అలాంటి కీలక పదవిని దక్కించుకునేందుకు మమ్దానీ విలక్షణ పోరాటాన్ని వీరోచితంగా నడిపారు. డెమొక్రాటిక్ సోషలిజం తన సిద్దాతం అని బాహాటంగా చాటుకున్న మమ్దానీ దేశానికి కుబేరులు అవసరం లేదని ఢంకా బజాయించి మరీ చెప్పడం విశేషం. దాంతో సంపన్నులు వందల వేల కోట్ల డబ్బు గుమ్మరించి అతడిని ఓడించాలని చూశారు. కొందరు కార్పొరేట్లు నామమాత్రంగా మద్దతు తెలిపినా ఎన్నికల నిధులు మాత్రం విదల్చకపోవడం గమనార్హం. పేదల కొద్దిపాటి చందాలతో పోటీచేసి పెద్దలకు చుక్కలు చూపించారు మమ్దానీ. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ వంటి జాతీయవాద నినాదాలతో రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్‌లో మమ్దానీని ఓడించేందుకు గట్టిగా కృషిచేశారు. వివక్షాపూరిత ప్రచారాన్ని మమ్దానీ ప్రజా సంక్షేమ నినాదాలతో ఢీకొట్టారు. అమెరికా గొప్పదేశం కావాలంటే సామాన్యుల సమస్యలు నెరవేరడం తక్షణ అవసరమని సంక్షేమ హామీలతో సవాల్ విసిరారు. అణ్వాస్త్రాల కన్నా ప్రజలకు అన్నవస్త్రాలు ముఖ్యమని చాటిచెప్పారు. కూడూ, గూడూ, గుడ్డా కావాలని దేశ నాయకత్వానికి గడ్డిపెట్టారు. శుష్క జాతీయవాద నినాదాలను ప్రజావాణితో ఎదుర్కొన్నారు. సంపన్న అమెరికాకు మరోసారి పేదల బాగోగులను గుర్తుచేసి గుణపాఠం చెప్పారు. ట్రంప్ విధానాలకు ఈ విజయ పరంపర చెంపపెట్టు లాంటిది. రిపబ్లికన్ ఉడుం పట్టులో బిగుసుకుపోయిన అమెరికాలో మారుతున్న ఆలోచనా ధోరణికి ఈ విజయాలు అద్దం పట్టాయి. ముఖ్యంగా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న వలస వ్యతిరేక విధానాలపై నిరసనగా కూడా ఈ విజయాలను చూడాల్సి ఉంటుంది. ట్రంప్ రెండోసారి అధజకారం చేపట్టాక జరిగిన ఈ అతిపెద్ద ఎన్నికల ఫలితాలు డెమెక్రాట్లకు మంచి ఉత్సాహాన్ని ఇచ్చాయి. న్యూయార్క్‌ను మమ్దానీ గెలుచుకోవడంతో పాటు, న్యూజెర్సీ, వర్జీనియా గవర్నర్లుగా డెమోక్రటిక్ పార్టీకి చెందినవారే గెలవడం విశేషం. ట్రంప్ పార్టీ, ఆయన బృందం, మతవాదులూ మితవాదులు కలసికట్టుగా ముస్లిం వ్యతిరేకతను ఎంతగా రేపినప్పటికీ మమ్దానీ, హష్మీల విజయం ఆపలేకపోయారు. డెమోక్రాటిక్ పార్టీ తరఫున నగర మేయర్ అభ్యర్థిత్వానికి పోటీపడిన పదకొండుమందిని వెనక్కునెట్టి మమ్దానీ ఎన్నికకావడం మిగతా ప్రపంచాన్ని ఆకర్షించింది, ట్రంప్‌ను భయపెట్టింది. అతని విజయం ఖాయమని అర్థం అవుతున్నకొద్దీ ట్రంప్ దాడిహెచ్చింది, దూకుడు పెరిగింది. ఓటర్లకు మమ్దానీ మత, సైద్ధాంతిక మూలాలను ట్రంప్ పదేపదే గుర్తుచేస్తూ, ఈ కమ్యూనిస్టు ఏలుబడిలో నగరం నాశనమైపోతుందని హెచ్చరించారు. వెయ్యేళ్ళ విఫలకమ్యూనిస్టు సిద్దాంతాన్ని ఆచరణలోకితెచ్చి ఆర్థికంగా, సామాజికంగా నగరాన్ని భ్రష్టు పట్టిస్తాడన్నారు. మమ్దానీని ఎన్నుకుంటే నిధులివ్వకుండా నగరాన్ని నిలువునా మాడ్చేస్తానని కూడా పౌరులను ట్రంప్ బెదిరించారు. మమ్దానీ కనుక గెలిస్తే తమ పెట్టుబడిదారీ సమాజం మీద ఆ ప్రభావం అధికంగా ఉంటుందని ట్రంప్ భయం. పునాదిలోనే దానిని చిదిమేయడానికి తన పార్టీని ఈ ఎన్నికల్లో పోటీచేయనివ్వకుండా, డెమోక్రాటిక్ పార్టీ తిరుగుబాటు అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆండ్రూ కుమోకు మద్దతు ప్రకటించారు. డెమోక్రాటిక్ పార్టీ భవిష్యత్తును నిర్ణయించేది దాని నాయకత్వం కాదు, కార్మికవర్గమేనని బెర్నీశాండర్స్ మరోమారు గుర్తుచేస్తున్నారు. తన విజయాన్ని కారు చీకటిలో కాంతిరేఖగా మమ్దానీ అభివర్ణించడం సముచితం. రెండుపార్టీల మధ్యా పెద్ద తేడాలేకుండా ఘనీభవించిపోయిన అమెరికాలో సామాన్యుల సంక్షేమానికీ, శ్రేయస్సుకూ హామీపడుతున్న ఎజెండాతో కొత్త రాజకీయానికి మమ్దానీ తెరదీశారని చెప్పవచ్చు. వలసదారులను తరిమేస్తున్న రాజ్యంలో ఓ వలసదారుల సంతానం విజయం సాధించి ట్రంప్‌కు సవాల్ విసరడం సామాన్య విషయం కాదు.

# అగ్రరాజ్యంలో అస్తవ్యస్తం

- సంక్షోభంలో లక్షలాది అమెరికలన్ జీవితాలు
- 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాల రద్దు





**ప్రజా దీవెన, వాషింగ్టన్ :** అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఈ షట్‌డౌన్ దేశంలోని పలు విమానాశ్రయాలపై తీవ్ర ప్రభావం పడిన విషయం తెలిసిందే. షట్‌డౌన్ సమయంలో ఎలాంటి జీతం లేకుండా పనిచేస్తున్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, టీఎస్‌ఏ సిబ్బంది అనారోగ్య కారణాలతో విధులకు గైర్హాజర్ కావడంతో దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలలో విమానాల రాకపోకలు ఆలస్యంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. విమాన సేవల్లో కోత విధించేందుకు సిద్ధమైంది. రద్దీ అత్యధికంగా ఉన్న 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాలను రద్దు చేయనుంది. ఈ మేరకు ఆ దేశ రవాణా శాఖ మంత్రి సీన్ డఫీ ప్రకటించారు. ఈ మార్పులు శుక్రవారం నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. పరిమిత సంఖ్యలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌పై ఒత్తిడి తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పరిస్థితి మరింత దిగజారితే అదనపు ఆంక్షలు ఉంటాయని మంత్రి వెల్లడించారు. సేనేట్‌లో రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన ఫెడరల్ నిధులకు చెందిన బిల్లుకు ఆమోదం దక్కకపోవడంతో అక్టోబర్ 1న అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. ఈ షట్‌డౌన్ కారణంగా అగ్రరాజ్యంలో ఆర్థిక సంక్షోభం తలెత్తింది. అక్టోబర్ 1 నుంచి ఇప్పటి వరకూ దాదాపు 7 బిలియన్ డాలర్లకుపైనే అంటే రూ. 62,195 కోట్లు నష్టం వాటిల్లింది. షట్‌డౌన్ ఎత్తివేసి పూర్వ పరిస్థితులు ఏర్పడినా అది తిరిగి పొందలేని నష్టమని నిష్పక్షపాతంగా పనిచేసే కాంగ్రెస్ బ్జడెట్ ఆఫీస్ కొత్త నివేదిక తెలిపింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే కాలానికి మరింత నష్టం ఏర్పడుతుందని పేర్కొంది. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. సెప్టెంబర్ 30 తర్వాత ప్రభుత్వ బడ్జెట్‌కు అమెరికన్ పార్లమెంట్ ఆమోదం తెలియచేయకపోవడంతో ప్రభుత్వ వ్యవస్థలన్నీ స్తంభించిపోయాయి. సంక్షేమ కార్యక్రమాలకు తీవ్ర నిధుల కొరత ఏర్పడింది.

# అఫ్ఘాన్‌తో చర్చలకు ముందే పాక్ బెదిరింపులు

## చర్చలు ఫలించకుంటే యుద్ధం తప్పదన్న ఖవాజా ఆసిఫ్

**ప్రజా దీవెన, ఇస్లామాబాద్ :** ఉద్రిక్తతలను పరిష్కరించుకునేందుకు గురువారం పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ దేశాల మధ్య కీలకమైన శాంతి చర్చలు ప్రారంభం కానున్న నేపథ్యంలో చర్చల ప్రారంభానికి ముందే పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేటి చర్చలు ఫలించకపోతే తాలిబన్లతో యుద్ధానికి వెళ్లాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. శాంతిచర్చలు విఫలమైతే ఇరుదేశాల మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతాయన్నారు. 'మా వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయి. శత్రువులు మమ్మల్ని ఎలా టార్గెట్ చేస్తారన్న దాన్ని బట్టి మా ప్రతిస్పందన కూడా తీవ్రస్థాయిలో ఉంటుంది. చర్చలు ఫలించకపోతే యుద్ధం జరిగి తీరుతుంది' అని ఖవాజా వ్యాఖ్యానించారు. మిలిటెంట్లకు కాబూల్ ఆశ్రయం కల్పిస్తోందని, సీమాంతర దాడులను ప్రోత్సహిస్తోందని పాక్ మంత్రి దుయ్యబట్టారు. అయితే ఖవాజా వ్యాఖ్యలను అఫ్గాన్ తీవ్రంగా ఖండించింది. సామాన్యులను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోందని మండిపడింది. కాగా టర్కీలోని ఇస్తాంబుల్ వేదికగా అఫ్గాన్-పాక్ మధ్య మూడోవిడత శాంతి చర్చలు జరగనున్నాయి. దీనికి ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వం వహిస్తున్నాయి. అంతకుముందు దోహా, ఇస్తాంబుల్‌లో రెండు విడతల్లో జరిగిన శాంతి చర్చల్లో ఎలాంటి ఒప్పందాలు జరగలేదు. అఫ్ఘాన్ భూభాగాన్ని ఉపయోగించుకుంటున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు.. పాక్ ఖైబర్ పఖ్తుంఖ్వాలోని ఓరక్‌జాయ్ జిల్లాలో ఇటీవల దాడులు చేశారు. ఈ దాడుల్లో లెఫ్టినెంట్ కల్నల్, మేజర్ సహా 11 మంది సైనికులు మరణించారు. ఈ నేపథ్యంలోనే అఫ్గాన్ రాజధాని కాబుల్‌లో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఈ పేలుళ్లకు పాకిస్థాన్ కారణమని తాలిబన్ ప్రభుత్వం ఆరోపించింది. ఈ క్రమంలోనే తాలిబన్ సైన్యం పాకిస్థాన్‌పై దాడులకు దిగింది. దాంతో పాకిస్థాన్ ఎదురుదాడులు జరిపింది. ఈ ఘర్షణల్లో ఇరువైపులా భారీ ప్రాణనష్టం జరిగింది. అప్పటి నుంచి ఇరుదేశాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.



# బీహార్ తొలివిడత ప్రశాంతం

మొదటి పేజీ తరువాయి


ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.



# నాకే ఈ పరిస్థితి ఎదురయితే

## సామాన్యుల గతేం కాను: మెక్సికో అధ్యక్షురాలు

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా సీన్‌బామ్ నడిరోడ్డుపై లైంగిక వేధింపులకు గురైన విషయం తెలిసిందే. మిచొకాన్‌లో ప్రజలతో మాట్లాడుతుండగా.. వెనుక నుంచి వచ్చిన ఓ వ్యక్తి బహిరంగంగా తాకుతూ ఆమెను ముద్దుపెట్టుకోవడానికి ప్రయత్నించాడు. దేశ అధ్యక్షురాలు నడిరోడ్డుపై లైంగిక వేధింపులు ఎదుర్కోవడం కలకలం సృష్టించింది. ఈ ఘటనపై క్లాడియా తాజాగా స్పందించారు. ఈ మేరకు తనపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు పెట్టారు. ఈ ఘటన మెక్సికోలో మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులను ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు. 'పురుషాధిక్యత, లైంగిక వేధింపులతో దేశంలోని మహిళలు ఇప్పటికీ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈరోజు దేశ అధ్యక్షురాలైన నాకే ఇలా జరిగితే.. మన దేశంలోని యువతుల పరిస్థితి ఏంటి..? మహిళల వ్యక్తిత్వాన్ని దుర్వినియోగం చేసే హక్కు ఏ వ్యక్తికీ లేదు' అని క్లాడియా పేర్కొన్నారు.



ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీ



**ప్రజా దీవెన, కనగల్:** వర్షాలు తగ్గి నందున 17 శాతం తేమ వచ్చే వి ధంగా రైతులు కొనుగోలు కేంద్రాల లో ఉన్న ధాన్యాన్ని బాగా ఆరబె ట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు సూచించారు. సరైన తే మశాతం, నాణ్యత ప్రమాణా లతో ఉన్న ధాన్యాన్ని తక్షణమే కొ నుగో లు చేసి మిల్లులకు పంపించాలని, ఇందుకుగాను అవసరమైన లారీ లు, హమాలీలు ,కాంటాలు అన్ని సి ద్ధంగా ఉంచుకోవాలని నిర్వా హకు లను ఆదేశించారు. గురువారం ఆ మె నల్గొండ మండలం, జి.చెన్నా రం, చర్లపల్లి లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆక స్మికంగా తనిఖీ చేసి పరిస్థితిని ప ర్యవేక్షించారు. ముందుగా జి. చె న్నారం వెళ్లిన జిల్లా కలెక్టర్ అక్కడ కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధా న్యాన్ని పరిశీలించారు. ఇప్పటివ రకు వచ్చిన దాన్యం , తేమ శాతం అన్ని వివరాలను నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. 17 శాతం తేమ ఉ న్న ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు పంపించేందు కు ఎక్కువ లారీలను ఏర్పాటు చే యాలని ఆదేశించారు. సీరియల్ నంబర్ తో సంబంధం లే కుండా సరైన తేమ వచ్చిన అన్ని కు ప్పలను కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని అన్నారు. కొనుగోలు చేసి సంచులలో నింపిన ధాన్యాన్ని టా ర్పాలిన్లతో కప్పి ఉంచాలని, ఒ కవేళ వర్షం వస్తే తడవకుండా చూ డాలని ఆదేశించారు. టార్పాలిన్లు, వేయింగ్ మిషన్స్, వివరాలను అడి గి తెలుసుకున్నారు. మూమెంట్ రి జిస్టర్ ను, దాన్యం వచ్చిన రిజిస్ట ర్ల ను పరిశీలించారు. లారీల సమస్య, ఇతర ఏవైనా సమస్యలు ఉంటే త మ దృష్టికి తీసుకురావాలన్నారు.

అనంతరం కలెక్టర్ చర్లపల్లి లోని కొ నుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతు లతో ముఖానికి మాట్లాడడమే కా కుండా, సరైన తేమ రావాలంటే ధా న్యాన్ని రాశులుగా పోయకుండా వి ప్పదీసి ఆరబెట్టాలని చెప్పారు. ఈ కేంద్రంలో తేమశాతం 17 ఉన్న రై తుల ధాన్యం కుప్పలు ఎక్కువగా ఉ న్నందున, తక్షణమే ఈరోజే 10 లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లులకు పంపించేలా చూడాలని పవర్సరఫరాల డిఎం గోపికృష్ణను ఆదేశించారు. ప్రతిరోజు ధాన్యం తే మశాతాన్ని పరిశీలించాలని,

సరైన తేమ,నాణ్యతా ప్రమాణాలు వచ్చి న ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లుల కు పంపించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆతర్వాత జిల్లా కలెక్టర్ ఇదే మండ లం దండెంపల్లిలోని ధాన్యం కొను గోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ధాన్యం తేమ, నాణ్యత, తదితర వివరా ల ను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, డిఎస్ఓ వెంక టే ష్ , పౌరసరఫరాల డిఎం గోపికృష్ణ, తహసిల్దార్ పరశురామ్ తదితరు లు ఉన్నారు.

# తుంగతుర్తిలో అట్టహాసంగా ప్రారంభమైన గురుకుల స్పోర్ట్స్ మీట్

### క్రీడలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### గురుకుల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు





**ప్రజా దీవెన తుంగతుర్తి :** క్రీడల్లో గురుకుల పాఠశాల విద్యార్థినిలు రాణించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు , ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాభివృద్ధికి క్రీడాకారులు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని అన్నారు, క్రీడల వల్ల శారీరక మానసికంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు, క్రీడల్లో రాణించిన వాళ్లు భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణిస్తారని ప్రతి ఒక్కరు క్రీడలపై మక్కువ పెంచుకొని ముందుకు సాగాలని సూచించారు. నేటి నుండి మూడు రోజులు పాటు జరిగే క్రీడలకు జోన్ పరిధిలోని తుంగతుర్తి, జాజిరెడ్డిగూడెం, వలిగొండ, నర్మెట్ట, జఫర్గడ్, పాలకుర్తి, ఆలేరు, అడ్డ గూడూరు పాఠశాలలు చెందిన విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు అండర్ 14, అండర్ 17, అందరు 19 విభాగాల్లో జరిగే తొమ్మిది క్రీడల్లో 11 అథ్లెటిక్ అంశాల్లో క్రీడాకారులు పోటుపడుతున్నారు. క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా జాతీయ జెండా ,క్రీడల పతాకం ,సొసైటీ జెండాలను ఆవిష్కరించారు. అంతకుముందు సొసైటీ పరిధిలోని 9 గురుకుల బాలికల పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన మార్చి ఫాస్ట్ తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాలల జోనల్ ఆఫీసర్ అరుణ కుమారి, తాసిల్దార్ దయానందం పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి ,తుంగతుర్తి సీఐ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్, ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నరసయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండగడుపుల ఎల్లయ్య, తోపాటు వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లర్లు సహకరించాలి

## నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అప్పీల్



**ప్రజా దీవెన, చిట్యాల:** ఈ వానకా లం సీజన్ లో పండించి న ధాన్యం కొనుగోలులో రైస్ మిల్లర్లు సహకరిం చాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా చిట్యాల మండలం, వట్టిమర్తి గ్రామంలో ఉన్న సిద్ధార్థ రైస్ మిల్లు ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్ కు వచ్చే దాన్యం వివరాలను పరిశీ లించారు. ఇప్పటివరకు ఎన్ని లారీ లు వచ్చాయని తేమశాతం, ఇతర నాణ్యత ప్రమాణాల వివరాలను యాజమాన్యం ద్వారా అడిగి తెలు సుకున్నారు. వర్షాల కారణంగా గడిచిన వారం, పది రోజుల్లో దాన్యం రైస్ మిల్లు లకు రాలేదని, ప్రస్తుతం వర్షాలు లే నందున, తెరిపి ఇచ్చినందున మి ల్లులకు దాన్యం వస్తున్నదని అం దు వల్ల వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు ఆన్ లోడ్ చేసుకునే విధంగా రైస్ మిల్లర్లు సహకరించాలని కోరారు. ఇందుకు అవసరమైన అన్ని ఏ ర్పాట్లు చేసుకోవాలని, ముఖ్యంగా స్థలం, హమాలీలను సంసిద్ధంగా ఉంచు కొన్నట్లైతే తెచ్చిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులలో దించుకునేం దుకు అవకాశం ఉంటుందని అ న్నారు. ధాన్యాన్ని దించుకోవడంలో ఆల స్యం చేయవద్దని, ఒకవేళ వర్షం వ స్తే మళ్ళీ తడిచిపోయేందుకు అ వకాశం ఉ ందని ఆమె తెలిపారు. రెవెన్యూ అదన పు కలెక్టర్ జే. శ్రీని వాస్, జిల్లా పౌర సరఫరాల అధికా రి వెంకటేష్ , పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, తదితరు లు ఉన్నారు.

# కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి సంస్మరణ సభలను జయప్రదం చేయండి

**శాలిగౌరారం :** భారత విప్లవోద్యమ అగ్ర నాయకులు, ప్రతిఘటన పోరాట నిర్మాత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను నవంబర్ 8న నకిరేకల్ పట్టణంలోని కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో, నవంబర్ 9న నల్లగొండ శ్రామిక భవన్ లో నిర్వహిస్తున్నామని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, అఖిల భారత రైతు-కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి పిలుపు నిచ్చారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీ రెడ్డి సభ కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు పరిస్కారం కావని భావించి ప్రజా విముక్తి కై పోరాడిన సీపీరెడ్డితో పాటు వేలాది మంది అమరులైన వారిని స్మరించు కోవడంలో భాగంగా నవంబర్ 8న నకిరేకల్ లో, నవంబర్ 9న నల్లగొండ లో సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభకు విప్లవ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ నాయకులు మామిడోజు వెంకటేశ్వర్లు, యానాల సత్తిరెడ్డి, సిలివేరు జానయ్య, వేముల శంకర్,అంబటి నర్సయ్య, అనిల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత క్రమశిక్షణతో మంచి ఆలో చనలకు పునాదివెయ్యాలి

### ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నిరంతరం సాధన చేయాలి

### విజయం సాధించిన వారిని స్ఫూర్తిగా తీసుకోవాలి

### తల్లిదండ్రులకు ఆసరాగా ఉండా లి, మంచి స్థాయికి ఎదగాలి

### శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలి

### సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ




**ప్రజాదీవెన, సూర్యాపేట:** సూర్యాపే ట రూరల్ పరిధి బాలెంల గ్రామ శి వారులోని తెలంగాణ గురుకుల సో షల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల నందు పోలీసు ప్రజాభరోసా కార్య క్రమంలో భాగంగా సైబర్ మోసాల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పా టు చేయడం జరిగింది. ఈ కా ర్య క్ర మంలో జిల్లా ఎస్పీ నరసింహ ము ఖ్య అతిథిగా హాజరై ఉన్నత లక్ష్యా లు, విజయాలు సాధించడం, సైబర్ మోసాలు, మహిళల భద్రత, డ్రగ్స్ నిర్మూల మొదలగు అంశాల గురిం చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మంచి ఆలోచనలకు ఆదిలోనే పు నాది వేయాలని, వ్యక్తిగత క్రమశిక్ష ణ, వ్యక్తిగత సాధన ఉండాలి అ న్నారు. ఉన్నత స్థాయికి చేరుకో వ డానికి నిరంతర కృషి, నిరంతర సా ధన చేయాలని, విజయం సాధిం చిన వారి వ్యక్తిగత జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. మంచి వ్యక్తిత్వం అలవర్చుకోవా ల ని తల్లిదండ్రులకు ఆసరాగా ఉం డాలని, మంచి స్థాయికి చేరుకోవా లని కోరారు. తల్లిదండ్రులు నాటిన మొక్కలని మొక్కలు ఎదిగి సమా జానికి ఫలాలు ఇచ్చే లాగా ఉం డాలని ఆకాంక్షించారు.

సమస్యలకు కుంగిపోవద్దని శారీ ర కంగా మానసికంగా దృఢంగా ఎద గాలని ప్రతిఅవకాశాన్ని సద్విని యోగం చేసుకొని విజయవంతం కావాలని ఆకాంక్షించారు. తప్పుల ని అధిగమిస్తూ విజయాల వైపు వె ళ్లాలని మంచి పుస్తకాలను మంచి స్నేహితులను ఎంచుకోవాలని అ న్నారు, మన చుట్టూ చేరే కలుపు మొక్కలను గుర్తించాలని అన్నారు. సమాజంలో సైబర్ మోసాలు అ త్యంత ప్రమాదకరంగా ఉన్నాయని సైబర్ మోసాల నివారణలో నేటి పౌరులు రేపటి సైబర్ మోసాల ని వారణ వారియర్స్ గా పని చేయాలి అన్నారు. మొబైలు ఇంటర్నెట్ ద్వా రా జ్ఞానాన్ని పొందాలెతప్ప సోషల్ మీడియా ప్రభావానికి గురికావద్దని అన్నారు. సైబర్ మోసగాళ్లు ఆన్లైన్ వ్యాపారం పేరుతో మోసాలకు పా ల్పడుతున్నారని ఆన్లైన్ వ్యాపారం పేరు చెప్తే ఎవరు నమ్మి పెద్దమొత్తం లో డబ్బులు పెట్టుబడులు పెట్టవ ద్దని ఆర్థికంగా నష్టపోవద్దని కోరా రు. అలాగే ఇంటర్నెట్ కాల్ ద్వారా ఫేస్బుక్ ద్వారా ఇంస్టాగ్రామ్ ద్వారా లింకులు పంపించి మోసాలకు పాల్పడుతున్నారని వీటి మోసాల గురించి తల్లిదండ్రులకు మీ చుట్టు పక్కల ఉన్న వారికి తెలియజేయా ల్సి ఉన్నది సైబర్ వారియర్స్ గా ఉండాలన్నారు. డిజిటల్ అరెస్ట్ అనేది అబద్ధమని డిజిటల్ అరెస్ట్ అంటూ ఎవరైనా అ పరిచితులు ఫోన్ చేసి ఎస్బి, సిబి ఐ, సిఐడి దర్యాప్తు సంస్థల పేర్లు చె బుతూ మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేస్తున్నాము అంటే నమ్మవద్ద న్నా రు. అలాగే డ్రగ్స్ అత్యంత ప్రమా దకరంగా ఉన్నాయని యువత వీటి బారిన పడి మంచి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు అన్నా రు. ఈ డ్రగ్స్ కు దూరంగా ఉ ండి మంచి అలవాటు మంచి స్నేహితు లను కలిగి ఉండాలని సూచించా రు. పోలీసు కళాబృందం వారు సా మా జిక అంశాల గురించి సామాజిక రు గ్మతల గురించి సామాజిక భద్రత గురించి పాటలతో అవగాహన క ల్పించారు. ఈ కార్యక్రమంలో సూ ర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖ ర్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామా రావు సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనా రాయణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్, సూర్యా పేట రూరల్ ఎస్సై వెంకట్రాములు, షీ టీమ్స్ ఎస్సై నీలిమ, పోలీసు క ళాబృందం, పోలీసు సిబ్బంది వి ద్యార్థులు ఉన్నారు.

# షీ టీమ్స్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన



**ప్రజా దీవెన, కోదాడ:** జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ సబ్ డివిజన్ DSP శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జయ పాఠశాలలో విద్యార్థులకు షీ టీమ్స్, మహిళల భద్రత, బాలికా చైతన్యం,సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రం నిర్వహించారుఈ కార్యక్రమంలో ఎస్ ఐ మల్లేష్ మాట్లాడుతూ మహిళలపై వేధింపులు జరిగితే షీ టీం వాట్సాప్ నంబర్ 8712686056 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. టీ సేఫ్ పై విద్యార్థినిలు అవగాహన కలిగియుండాలని అన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను %ఖా% లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు.ఇ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వేణు, షి టీమ్ హెడ్ కానిస్టేబుల్ కవిత, కానిస్టేబుల్ లు సాయి జ్యోతి, నాగేంద్ర బాబు, విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ను సందర్శించిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్




**శాలిగౌరారం :** శాలిగౌరారం మండల తహసీల్దార్ కార్యాలయం ను ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్ కుమార్ గురువారం సందర్శించారు. గ్రూప్ 1 ద్వారా ఎంపికై ఏడు రోజుల శిక్షణ కొరకు శాలిగౌరారం మండలానికి వచ్చిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్ కుమార్ కు తహసీల్దార్ బిట్ల వరప్రసాద్ స్వాగతించారు. ఈ సందర్బంగా కార్యాలయాన్నీ పరిశీంచారు. అనంతరం కార్యాలయం లో నిర్వహించే విషయాలు, పలు రికార్డుల పట్ల,వివిధ సర్టిఫికేట్ల జారీ, సిబ్బంది విధులను డిప్యూటీ కలెక్టర్ పవన్ కుమార్ కు అవగాహన కలిపించారు. అనంతరం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్ కుమార్ ని సిబ్బంది తో కలిసి ఘనంగా సన్మానిచ్చారు.

# నల్లగొండ జిల్లా బీసీ జేఏసీ చైర్మన్‌గా మునాస ప్రసన్న





**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్ల గొండ జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ గా మునాస ప్రసన్న ఎన్నికయ్యారు. ఐక్య ఉద్యమాలతో బీసీ రిజర్వేషన్ సాధన కోసం గురువారం జిల్లా కేం ద్రంలోని గంగపుత్ర భవనంలో బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ గా మునాస ప్ర సన్నకుమార్ ను బిసి జేఏసీ స న్నాక సమావేశంలో వివిధ బిసి కు లాల సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన చైర్మన్ మాట్లాడుతూ చీలికలు పేలి కలుగా ఉన్న వివిధ కుల సంఘాల అందరినీ కలుపుకొని ఐక్య ఉద్య మాలు నిర్మిస్తూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు రావాలసిన రిజ ర్వేషన్ల సాధన కోసం కృషి చేస్తానని అన్నారు. బీసీ ఉ ద్యమాన్ని బలోపే తం చేయడానికి బరువైన బాధ్య త లు పెట్టిన బీసీ బంధువులందరికీ ధన్య వాదాలు తెలియజేశారు. తె లంగాణ ఉద్యమ తరహాలో బీసీ లలో ఉన్న 112 కులాలకు సం బం ధించిన వారందరినీ కలుపుకొని స మిష్టిగా ఉద్యమాలు నిర్మిస్తానని ఐ క్యంగా ముందుకు సాగుతామని వా రన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అందరినీ కలుపుకొని బహుజన రాజ్యాధికారం దిశగా అవి శ్రాంతం గా పనిచేస్తానని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో గండిచెర్వు వెంకన్న, పందుల సైదులు, ఐతగొని జనార్ద న్ గౌడ్, పాల్వాయి రవి, చిలుకరా జు చెన్నయ్య, పుట్ట వెంకన్న, నజీ రుద్దీన్, కర్నాటి యాదగిరి, మార య్య, తలారి యాదగిరి, నర్సింహ, మార్గం సతీష్ కుమార్, నరేందర్, రాజు, శివకుమార్, శ్రీనివాస్ యా దవ్, నాగరాజు గౌడ్, భరద్వాజ తదితరులు పాల్గొన్నారు. అనం తరం నూతన చైర్మన్ గా పుష్ప గుచ్చం అందజేసి ఘనంగా సన్మా నించారు.

# ఏసీబీకి వలలో పౌర సరఫరాల అధికారి



**ప్రజా దీవెన, ఆసిఫాబాద్:** ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని గోదాము నుండి ఆ సిఫాబాద్‌లోని పౌర సరఫరాల గోదాముకు తరలించడానికి అను మతి ఇవ్వడానికి రూ. 75వేల లం చం తీసుకుంటున్న పౌర సరఫరాల అధికారిని ఏసీబీ అధికారులు పట్టు కున్నారు. ఆసిఫాబాద్ జిల్లా పౌర సరఫరాల కార్యాలయ మేనేజర్ గురుబెల్లి వెంకటనర్సింహారావు, పీఏ (పొరుగు సేవల ఉ ద్యోగి) కొత్త గొల్ల మణికాంత్‌ను ఏసీబీ అధికా రులు అదుపులోకి తీసుకున్నారు. పీడీఎస్ బియ్యాన్ని తన గోదాము నుండి ఆసిఫాబాద్‌లోని పౌర సర ఫరాల గోదాముకు తరలించేందుకు అధికారులు తన నుండి రూ. 75వే లు లంచం డిమాండ్ చేస్తున్నారని బాధితుడు ఒకరు ఏసీబీ అధి కారు లకు ఫిర్యాదు చేశారు. దీంతో ఏసీ బీ అధికారులు వ్యూహం పన్ని వా రిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నా రు.

# నల్లగొండ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ భూతం ?



**ప్రజా దీవెన నల్లగొండ టౌన్:** నల్లగొం డ మెడికల్ కళాశాలలో సీని యర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థుల ను ర్యాగింగ్ చేశారని వస్తున్న ఆరో పణలు వెల్లువెత్తున్నాయి. స్థానిక మీడియాకు అందిన సమాచారం మేరకు గత నెల 31న హాస్టల్లో జూ నియర్స్ ను సెకండియర్ స్టూడెం ట్స్ ర్యాగింగ్ చేసినట్లు కళాశాల వర్గాల ద్వారా తెలియవచ్చింది. జూనియర్ విద్యార్థులకు అశ్లీల వీడియోలను చూపించిన సీని యర్లు, ఆ వీడియోలో ఉన్న వి ధంగా చేయాలని ర్యాగింగ్ చేశారని జూనియర్లు ఆరోపిస్తున్నారు. తమ ను ర్యాగింగ్ పేరుతో వేధించిన సీ ని యర్ విద్యార్థులపై చర్యలు తీసు కో వాలని కోరుతూ జూనియర్లు కళ శాల ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసిన ట్లు తెలిసింది. అయినా బాధిత వి ద్యార్థుల ఫిర్యాదును ప్రిన్సిపాల్, హా స్టల్ వార్డెన్ ఏ మాత్రం పట్టించు కోలేదని ఆరోపణలు వినిపిస్తున్నా యి. జూనియర్ విద్యార్థులు తమ పై ఫిర్యాదు చేయడాన్ని నేరంగా ప రిగణించిన సీనియర్ విద్యార్థులు తమపైనే ఫిర్యా దు చేస్తారా అం టూ ఈనెల 4న మళ్ళీ ర్యాగింగ్ చే సినట్టు తెలిసింది. మీడియాలో మె డికల్ కళాశాలలో ర్యాగింగ్ జరిగి నట్లు వార్తలు వెలువడడంతో అప్ర మత్తమైన పోలీసులు మెడికల్ కళా శాలను సందర్శించి సమాచారం సేకరించారు.

# ఇటుకబట్టీల కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలి



**ప్రజా దీవెన మిర్యాలగూడ టౌన్:** మిర్యాలగూడ గూడూరు గ్రామ ప రిధిలో గల రైస్ మిల్లులు, ఇటుక బట్టీల కాలుష్య నివారణకు చర్య లు తీసుకోవాలని గూడూరు గ్రామ స్తుల ఆధ్వర్యంలో గురువారం మి ర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ కు వినతి పత్రాన్ని అం దజేశారు. అనంతరం వారు మా ట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధి లోని రైస్ మిల్లుల పొగదారా గ్రామం లోని ఇండ్లలోకి విపరీతంగా పడు తుందని వారన్నారు. రైస్ మిల్లులో బాయిల్డ్ చేసిన నీరును రీసైక్లింగ్ చేయకుండా రోడ్డు వెంబడి వదిలి వేస్తున్నారు. దీంతో గ్రామం మొత్తా నికి విపరీతమైన దుర్వాసన వస్తుం దని వారు తెలిపారు. అద్దంకి నార్కెట్ పల్లి హైవేకు ఇటుక బట్టీల నుండి విపరీతమైన బూడిద వస్తుం దని వాహనదారులకు పాదచారుల కళ్ళలో పడి కంటి జబ్బులు వస్తు న్నాయని వారు అన్నారు. ఈ హై వేపై రైస్ మిల్లుల సమీపంలో ఈ బూడిద వల్ల యాక్సిడెంట్లు అంగ వైకల్యం మరణాలు సంభవిస్తున్నా యని వెంటనే మిల్లుల ఇటుక బట్టీల కాలుష్య నివారణకు వారు డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామ ప్రజలందరూ కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. వినతి పత్రం అందించిన వారిలో బొంగరాల మట్టయ్య. మూగల సైదులు యాదవ్. నూకపంగా కాశయ్య తదితరులు ఉన్నారు.

# మొదటి టర్మ్‌లో కాళేశ్వరం, రెండోటర్మ్‌లో ధరణి పేరిట దోచుకున్నారు

## బిఆర్ఎస్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫైర్,





**ప్రజా దీవెన, హైదరాబాద్:** తెలంగా ణ రాష్ట్రంలో మొదటి టర్మ్ ప్రభు త్వంలో కాళేశ్వరం పేరిట దోచుకు న్న బిఆర్ఎస్, కేసీఆర్ కుటుంబం రెండోటర్మ్ లో ధరణి పేరిట దోచు కుదని రాష్ట్ర రోడ్లు భవనాలు, సి నిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రె డ్డి వెంకట్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. ప్రస్తుతం ఇప్పుడు క ల్వ కుంట్ల కుటుంబంలో దోచుకున్న సొ మ్ము పంచుకునే వాటాల పంచాయ తీ నడుస్తుందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్ని క ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు గా రహమత్ నగర్ డివిజన్ లో గు రువారం రాష్ట్ర రోడ్లు భవనాలు, సి నిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రె డ్డి వెంకట్ రెడ్డి ఇంటింటి ప్రచారం ని ర్వహించారు. గడపగడపకు తిరు గుతూ రహ్మత్ నగర్ వాసులను ఆ ప్యాయంగా పలకరించిన మంత్రి, హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను అ భ్యర్థించారు. ప్రచార సమయంలో మంత్రితో పలువురు యువతీ, యు వకులు సెల్ఫీలు దిగేందుకు ఉత్సా హం చూపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,స్థానిక నాయకు లతో కలిసి రహమత్ నగర్ చౌరస్తా నుండి పలు బస్తీల్లో ఉదయం నుం డి మధ్యాహ్నం వరకు సుదీర్ఘ సమ యం ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే ప్రజలకు జరిగే మేలు ను వారికి అర్థమయ్యే రీతిలో మం త్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వివరిం చారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షే మం,అభివృద్ధి అని, పేద ప్రజలను కడుపులో పెట్టుకొని కాపాడుకునే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని మంత్రి వారితో అన్నారు. బస్తీల్లో పేదలకు మంచి జరగాలం టే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినీ పెద్ద మె జార్టీతో ఆశీర్వదించాలనీ, స్థాని కం గా ఉన్న సమస్యలు అన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులం ద రం కలిసి సమష్టిగా పరిష్కరిస్తా మ ని వారికి హామీ ఇచ్చారు. ఏళ్ల తర బడి పేరుకు పోయిన సమస్యలు ప రిష్కారం చేసుకునేందుకు జూబ్లీహి ల్స్ ప్రజలకు దక్కిన గొప్ప అవకాశ మని చెప్పారు. ప్రజల్లో ఆదరణ చూస్తుంటే నవీన్ యాదవ్ గెలుపు పక్కా అనిపిస్తుందని మెజార్టీ తేలా ల్సి ఉందన్నారు. ఒరిజినల్ సర్వేలు అన్ని కాంగ్రెస్ గెలుస్తుందని చెప్తు న్నాయనీ, దీంతో బిఆర్ఎస్ నే త లు పూర్తి నైరాశ్యంతో మాట్లాడు తు న్నారని,వారి మోసపు మాటలు న మ్మొద్దని ఓటర్లను కోరారు.

**కాంగ్రెస్ హయంలోనే హైదరాబాద్ అభివృద్ధి...**

కాంగ్రెస్ ప్రభుత్వ హ యాంలోనే హైదరాబాద్ మహానగర సమగ్ర అభివృద్ధి జరిగిందనీ మంత్రి పునరుద్ఘాటించారు ఇవాళ లక్షల మంది ఐటీ ఉద్యోగులు ఉన్నారంటే దిగ్గజ కంపెనీలు హైదరాబాద్ వచ్చే లా అంకురార్పణ చేసిందే కాంగ్రెస్ అన్నారు. విశ్వ నగరంగా తీర్చి ది ద్దేందుకు కాంగ్రెస్ హయాంలోనే ఎ నలేని కృషి చేశామని, రాజీవ్ గాం ధీ అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డు,ఫార్మా,ఐటీ రంగా లకు ప్రోత్సాహం లాంటి ఎన్నో కా ర్యక్రమాలు చేపట్టామని అన్నారు.

రక్షణ రంగానికి కూడా హైదరాబాద్ కీలక స్థావరం అన్నారు. ఇవన్నీ కే వలం కాంగ్రెస్ అధికారంలో ఉన్న ప్పుడూ మాత్రమే జరిగాయని గు ర్తు చేశారు. బిఆర్ఎస్ నేతలు ఏ మైనా అంటే ఫ్లై ఓవర్లు నిర్మించా మ ని అంటున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన 14కి. మీ ఒక్క పి.వి ఎక్స్ ప్రెస్ వేప్లై ఓవ ర్ 50 ఫ్లై ఓవర్లతో సమానమన్నారు. బిఆర్ఎస్ నిర్మించిన చిన్న చిన్న ఏ డు,ఎనిమిది ఫ్లై ఓవర్లకు ర్దే ప్రచా రం చేసుకుంటుందని ఎద్దేవా చేశా రు.

హైదరాబాద్ కు మణిహారం లాంటి ఔటర్ రింగ్ రోడ్డును నిర్మిస్తే..లక్ష కో ట్ల విలువ గల %మా==% ను ఎన్నికల ముందు 7వేల కోట్లకు బిఆర్ఎస్ అ మ్ముకున్నదనీ మండిపడ్డారు. తన రోడ్లు భవనాలు శాఖ పరిధిలో మ రో బృహత్తర ప్రాజెక్ట్ రీజినల్ రింగ్ రోడ్డు 30వేల కోట్ల వ్యయంతో ని ర్మించబోతున్నామని 2026 ఫిబ్ర వరి నుండి పనులు ప్రారంభం కా బోతున్నాయనీ అన్నారు. %మా==% నుండి రీజినల్ రింగ్ రోడ్డు స మాం తరంగా రేడియల్ రోడ్లు నిర్మించబో తున్నామని తెలిపారు. కోకాపేట, రాజేంద్ర నగర్ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన వేలంలో ఎకరం 200కోట్లు పలికిందంటే అది కేవలం కాంగ్రెస్ ముందు చూపుతోనే సాధ్యమైందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి ఆలోచనల మేరకు ప్ర పంచంలోనే మేటి నగరంగా అన్ని హంగులతో ఫ్యూచర్ సిటీని నిర్మి స్తున్నామని తెలిపారు.

**అసెంబ్లీకే రానోడు, రెండేళ్లలో అధికారంలోకి ఎలా వస్తాడు...**

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓటమిని ముందే అంగీకరించి సెంటిమెంట్ కు,అబద్ధపు ప్రచారాలకు బిఆర్ఎస్ పార్టీ తెరలేపిందని మంత్రి తీవ్ర వి మర్శలు చేశారు. 10ఏళ్లలో వాళ్ళు చేసిన అభివృద్ధి చెప్పుకోకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాద వ్ పై వ్యక్తిగత విమర్శలు పాల్పడు తూ పసలేని ఆరోపణలు చేస్తున్నా రని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభు త్వాన్ని ప్రజలు ఎన్నుకున్నది 5సం వత్సరాల కోసం మేము వచ్చి 2ఏ ళ్ళు కూడా ఇంకా కాలే..ఇంకా 3ఏళ్ల సమయం ఉన్నది. అయినా కేటీ ఆ ర్ 2ఏళ్లలో కేసీఆర్ వస్తాడు అని చె ప్తున్నాడు. అసెంబ్లీకి రాని కేసీఆర్ రెండేళ్లలో అధికారంలోకి ఎలా వస్తా డు. ఈ 3ఏళ్లు, వచ్చే 5ఏళ్లు తెలం గాణలో కాంగ్రెస్ పార్టీనే అధికా రం లో ఉంటుందన మంత్రి కోమటి రెడ్డి తేల్చిచెప్పారు.

**కేటీఆర్ ఫ్రస్టేషన్ లో ఉన్నా డు...**

బి ఆర్ఎస్ ఓటమి ఖా య మని తెలిసి కేటీఆర్ ఫ్రస్టేషన్ లో ఉన్నాడు, ఏదేదో మాట్లాడు తున్నా డని విమర్శించారు."ముందు నీ చె ల్లె కవిత అడిగిన దానికి సమాధా నం చెప్పు బిఆర్ఎస్ నేతల సెం టిమెంట్ మాటలు నమ్మి మోసపో తే, గోస పడతారనీ ప్రజలు ఆలో చన చేయాలనీ జూబ్లీహిల్స్ ఓట ర్ల కు విజ్ఞప్తి చేశారు. మీ సమస్యలు అన్ని మాకు తెలుసు వాటిని ప రి ష్కరించే బాధ్యత మేం తీసుకుం టాం.కంటోన్మెంట్ లో జరుగుతున్న దానికి రెట్టింపు అభివృద్ధి జూబ్లీహి ల్స్ లో చేస్తామని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.

# జర్నలిస్టుల హామీలు విస్మరిస్తే.. ఆందోళనలు తధ్యం

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్పష్టం





**ప్రజా దీవెన, హైదరాబాద్:** గత ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల ను విస్మరిస్తే రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన బాట తప్పదని తెలం గాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) స్పష్టం చేసింది.గురువారం శంకర్ పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగ తి రిసార్ట్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అధ్య క్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో, జర్నలిస్టు ల ప్రధాన సమస్యలు, వాటి పరి ష్కారంలో ప్రభుత్వం నుండి జరు గుతున్న జాప్యంపై కార్యవర్గం సు దీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత ప్రభు త్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సా రించక పోవడం విచారకరమని సమావేశం అభిప్రాయపడింది. గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుస రిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సం ఘం లెక్కలేనన్ని ఉ ద్యమాలు చేప ట్టిన విషయాన్ని సమావేశం గుర్తుచే సింది. జర్నలిస్టుల ప్రధాన సమస్య లైన ఇంటి స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత తొందరలో పరిష్కరించా లని సమావేశం ప్రభుత్వాన్ని డి మాండ్ చేసింది.ఈ సందర్భంగా ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీ డియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివా స్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్ప టికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారాని కి చర్చించినట్లు ఆయన స్పష్టం చే సారు. ఫిబ్రవరి మాసం మొదటి వారంలో విజయవాడలో జరగ నున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీని వాస్ రెడ్డి తెలిపారు. అయితే ఈ ప్లీ నరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు ని ర్వహించేందుకు సమావేశం నిర్ణ యించింది. మహాసభలు పెండింగు లో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాల ని సమావేశం నిర్ణయించింది.

యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీల సమావేశాలను త్వర లో నిర్వహించాలని సమావేశం నిర్ణ యించింది. ఇటీవల జరిగిన హైద రాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నిక ల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు ప లికి, ప్యానెల్ గెలుపు కోసం శ్రమిం చిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది. అలా గే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సమావేశం శుభాకాంక్షలు తెలిపిం ది. గత కార్యవర్గ సమావేశం త ర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి కే. రాంనారాయణ నివేదిక సమర్పించారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16మంది జర్నలిస్టులకు సమావేశం నివాళి అర్పిస్తూ, సంతాప సూ చికగా మౌనం పాటించింది. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావే శానికి ఆథిత్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖను సమావేశం కృతజ్ఞ తలు తెలిపింది. ఈ సమావేశంలో ఐజేయు జాతీయ మాజీ అధ్యక్షు లు, స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవు లపల్లి అమర్, ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సంపత్ కుమార్, గాడిపల్లి మధు గౌడ్, కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌ డ్, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు యూసుఫ్ బాబు, అశోక్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్య లు, 30 జిల్లాల అధ్యక్ష, కార్యద ర్శులు పాల్గొన్నారు.

# లక్ష్మీపల్లి పాఠశాలలకు కూల్ వాటర్ క్యాన్‌ల బహుకరణ



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతు న్న విద్యార్థుల తాగునీటి సౌకర్యా ర్థం విశ్రాంత ఉపాధ్యాయులు డా మేకర్ కమల్ రాజు , మహా దేవి దం పతులు లక్ష్మీపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలకు కూల్ వాటర్ క్యాన్ లను అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. దేవరకద్ర మండ లం లక్ష్మీపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమి క పాఠశాల విద్యార్థుల తాగునీటి స దుపాయం నిమిత్తం కూల్ వాటర్ క్యాన్ లను అందించాలని ప్రాథ మిక పాఠశాల ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షులు, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్వి ని చంద్రశేఖర్ చేసిన విజ్ఞప్తి మేరకు ఇటీవల స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయులుగా ఉద్యోగ విర మణ చేసిన డామేకర్ కమల్ రాజు ఆయన సతీమణి మహాదేవిలతో కలిసి తమ స్వంత ఖర్చుతో లక్ష్మీ పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాలలకు 20 లీటర్ల సా మర్థ్యం కలిగిన 6 కూల్ వాటర్ క్యా న్ లను ఉచితంగా అందజేసి పేద విద్యార్థులపై తమ ఉదారత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ సీనియర్ నేత, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ల యన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రగ తికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందిం చాలని కోరారు. పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపా యా లు కల్పించేందు కుప్రభుత్వం చేస్తు న్న కృషితో పాటు స్వచ్ఛంద సంస్థ లు, విద్యాభిమానులు, దాతలు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఒ క్కొక్క పాఠశాలకు మూడు వం తున రెండు పాఠశాలలకు 20 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆరు కూల్ వాటర్ క్యాన్ లను ఉచి తంగా అందజేసిన విశ్రాంత ఉ పాధ్యాయులు డామేకర్ కమల్ రాజు, మహాదేవి దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినం దించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల హెచ్ యం లు కెకె శ్రీనివాస్, ఎస్.కల్పన, ఉ పాధ్యాయులు నాగేశ్వర్ రెడ్డి ,విజయ లక్ష్మీ, ఎ.చంద్ర శేఖర్, కె.మురళీధర్ , దోమ శంకర్, ఆశ్ర ఖాద్రి,మదన్ మోహన్, కావాలి సుజాత, ఆఫీస్ సబార్డి నేటర్ అహ్మద్ బిన్ ఇసాక్, మాజీ ఉప సర్పంచ్ నాగేష్ గౌడ్, గ్రామ పెద్దలు యం.రామిరెడ్డి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**ప్రజా దీవెన నల్లగొండ టౌన్:** సైబర్ జాగరుకత దివాస్ దినోత్స వం సందర్భంగా కళాశాల విద్యా ర్థినులకు సైబర్ నేరాల పట్ల అవ గాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి రోజు దేశ వ్యాప్తంగా అనేక మంది సైబర్ నేర గాళ్లు బారిన పడి మోసాలకు గుర వుతున్నారనీ,వారి బారిన పడ కుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్గిఉండమే ఉత్తమ మార్గం అని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.సైబర్ జాగారుకత దివాస్ సందర్భంగా నల్లగొండ పట్ట ణం కేంద్రంలోని దీప్తి నర్సింగ్ కళా శాల విద్యార్థినులకు, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడం జరి గింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు ఎక్కువగా సులభంగా మోసపో యే ది సైబర్ నేరగాళ్ల ద్వారానే అని అన్నారు.కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞా నంతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండా లని అన్నారు. డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్తగా ఉ ండాలని అన్నారు. చదువుకున్న విద్యార్థు లకు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉంటే తన చుట్టూ పరిసరా ల్లో ఉన్న ప్రజలకు,వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తద్వారా సైబర్ మోసాలు నిరోధించవ చ్చున ని , సైబర్ నేరగాళ్లు ప్రజలనూ మోసం చేస్తున్న విధానాన్ని కళాశాల వి ద్యార్థినులకు తెలియజేశారు. ప్ర స్తుత కాలం లో జరుగుతున్న నేరా లు అయిన %ూ్రాఖ ఫీ×ూజూ ఎష్ట్ఞ్యు జూజూ% లో ఫార్వర్డ్ చేస్తున్నారు,ఈ %ఘజూని టఅ్రీవ% ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ కు గురి అయి డబ్బులు పోయే అవ కాశం ఉంటుంది, అలాగే జంప్డ్ డిపాజిట్ స్కీం, డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ బుల్లింగ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే బ్యాంక్ అధికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని ఇట్టి విషయాలు గమనించి మీ కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్ ఎమ్ ఎస్ ఈ మెయిల్స్ ద్వారా గాని, వాట్సాప్ ట్వీట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దనీ తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి %చీజ్రా జూశీట్ఝ్రీ (ఎఎఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ%లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమ%శీ%లో సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ ఎస్బీ సీఐ రాము,1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్.ఐ విష్ణు,మరియు కళాశా ల విద్యార్థినులు తదితరులు న్నారు.

# యాదగిరిగుట్ట మున్సిపల్ ఆఫీస్‌లో చోరీ యత్నం

## కంప్యూటర్, ఫర్నీచర్ ధ్వంసం చేసిన దుండగులు

## నైట్ వాచ్ మెన్ శ్రీకాంత్ ను సస్పెండ్ చేసిన కమిషనర్



**ప్రజా దీవెన యాదగిరిగుట్ట :** యాదాద్రి జిల్లా యాదగిరిగుట్టలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం అర్ధరాత్రి తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి యత్నించారు. ఆఫీస్ కాపలా ఉన్న నైట్ వాచ్ మెన్ విధుల్లో లేకపోవడాన్ని గుర్తించిన దుండగులు.. ఆఫీస్ తాళం పగలగొట్టి మున్సిపల్ కార్యాలయంలోకి ప్రవేశించి చోరీకి యత్నించారు. మున్సిపల్ కార్యాలయంలో ఫర్నీచర్, కమిషనర్ ఛాంబర్ లో కంప్యూటర్, చైర్మన్ ఛాంబర్ అద్దాలను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ లింగస్వామి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి ధ్వంసమైన ఫర్నీచర్, కంప్యూటర్ ను పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ షురూ చేశారు. క్లూస్ టీం సహకారంతో పలు ఆధారాలు సేకరించారు. మున్సిపల్ కార్యాలయంలో సీసీ కెమెరాలు లేకపోవడం తో.. దుండగులను గుర్తించడం పోలీసులకు కష్టంగా మారింది. దీంతో మున్సిపల్ ఆఫీస్ కు వచ్చే మార్గాల్లో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దుండగులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. మరోవైపు అనుమతి లేకుండా నైట్ డ్యూటీకి డుమ్మా కొట్టిన నైట్ వాచ్ మెన్ శ్రీకాంత్ ను సస్పెండ్ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ లింగస్వామి తెలిపారు.

# యాదగిరిగుట్ట పీహెచ్సీని 100 పడకల హాస్పిటల్‌గా మార్చాలి

## అఖిల భారత యువజన సమైక్య(ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్




**ప్రజా దీవెన యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్టలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం 100 పడకల హాస్పిటల్ గా మారుస్తామని చెప్పి మాట తప్పిందని.. భక్తులు, స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుని 100 బెడెడ్ హాస్పిటల్ గా మార్చాలని అఖిల భారత యువజన సమైక్య(ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట పీహెచ్సీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. గురువారం పీహెచ్సీ ఎదుట ఏఐవైఎఫ్ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పావనికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20 వేల జనాభా ఉ న్న యాదగిరిగుట్ట మున్సిపల్ తో పాటు యాదగిరిగుట్ట మండల ప్రజలకు, స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు అత్యవసరం వైద్యం అవసరం పడితే.. అన్ని రకాల వైద్య సదుపాయాలు ఉన్న హాస్పిటల్ అందుబాటులో లేక ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆరు పడకలతో ఉన్న పీహెచ్సీలో అన్ని రకాల వైద్య సేవలు, అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడంతో.. ట్రీట్‌మెంట్ కోసం భువనగిరి వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అంతేకాకుండా ప్రస్తుత పీహెచ్సీలో నైట్ షిఫ్ట్ డాక్టర్ లేకపోవడంతో.. రాత్రి వేళల్లో పేషెంట్లు చిన్న చిన్న చికిత్సకు సైతం భువనగిరి వెళ్లాల్సి వస్తుందన్నారు. పీహెచ్సీలో వెంటనే నైట్ డ్యూటీ డాక్టర్ ను నియమించి 24 గంటల వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి వెంకటేష్, ఏఐవైఎఫ్ నాయకులు నరసింహ, రాజు, వెంకటేష్, మహేష్, అరవింద్ తదితరులు ఉన్నారు.

# గీతకార్మికుల పెండింగ్ ఎక్స్ గ్రేషియాను వెంటనే చెల్లించాలి

## గీతా పనివారల సంఘం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కళ్లెం కృష్ణ గౌడ్




**ప్రజా దీవెన యాదగిరిగుట్ట :** కల్లుగీత వృత్తి చేసుకుంటూ ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడి చనిపోయిన, శాశ్వత వికలాంగులుగా మారిన గౌడన్నలకు రావాల్సిన రూ.13 కోట్ల పెండింగ్ ఎక్స్ గ్రేషియాను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని గీతా పనివారల సంఘం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కళ్లెం కృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గీతా పనివారల సంఘం ఆధ్వర్యంలో గురువారం యాదగిరిగుట్టలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ సత్యంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చనిపోయిన గీతకార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం చెల్లిస్తున్న ఎక్స్ గ్రేషియాను రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచాలన్నారు. గీత వృత్తి చేస్తూ కుటుంబాలను పోషిస్తున్న గౌడన్నలు సహజ మరణం పొందినా సరే.. బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. కల్లుగీత వృత్తిపై సాగిస్తున్న గీత కార్మికులు ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి చనిపోతేనే ప్రస్తుతం ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని.. అలాకాకుండా అనారోగ్యం కారణంగా గౌడన్నలకు సహజ మరణం సంభవించినా కూడా బాధిత ఫ్యామిలీకి ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా గీత కార్మికుల తలరాతలు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్స్ గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచడంతో పాటు తాత్కాలిక గాయాలైన గౌడన్నలకు వైద్య ఖర్చుల కోసం రూ.2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డు విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వ సివిల్స్ అసిస్టెంట్ సర్జన్ పర్యవేక్షణలో తాత్కాలిక, శాశ్వత వికలాంగుల నిర్ధారణ సర్టిఫికేట్ పద్దతిని పునరుద్ధరించాలన్నారు. గీత వృత్తిని ఆధునీకరించి గీత వృత్తి సాగిస్తున్న గౌడన్నలకు సంపూర్ణ సేఫ్టీ కిట్స్ ఇచ్చి ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీతా పనివారల సంఘం మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మహిళా నాయకురాలు బండి జంగమ్మ, రైతు సంఘం నాయకులు మహేందర్, శ్రీధర్, పెంటయ్య, హరిశంకర్, లింగం, నరేష్, స్వామి, నరసింహ, రాజు తదితరులు ఉన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించాలి

**ప్రజా దీవెన భువనగిరి :** భువనగిరి పట్టణం సింగన్నగూడెం లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే అప్పజెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రోజున సిపిఐ భువనగిరి పట్టణ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కార్యాలయంలో చింతల మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి దామోదర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు నిర్వహించి పేదల ప్రక్షాన నిలబడుతుందని నేటికీ దేశంలో చెక్కుచెదరని పార్టీ ఉంది అంటే అది సిపిఐ మాత్రమేనని ఆయన అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని, ఖమ్మం బహిరంగ సభ జయప్రదం కోసం హైదరాబాద్ నుండి బస్సు జాతా ప్రారంభమై ఈనెల 20 21 న యాదాద్రి భువనగిరి జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా పార్టీ శ్రేణులు, ప్రజానాట్యమండలి కళాకారులు, స్వాగతం పలికి బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చింతల మల్లేష్ అధ్యక్షత వహించిన సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, సీనియర్ నాయకులు చొప్పరి సత్తయ్య, కోర సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో శిశువిక్రయాలు, బాల్య వి వాహాలపై ప్రజలకు అవగాహన

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చందన, సరిత





**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** జిల్లాలో శిశువిక్రయాలు, బాల్య వి వాహాలపై ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కల్పించాల నల్గొండ జిల్లాలో శిశువిక్రయాలు, బాల్యవివాహాల వంటివి జరగకుం డా ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలని రాష్ట్ర బాలల హక్కు ల పరిరక్షణ కమిషన్ సభ్యులు జి. చందన,జి. సరిత లు చెప్పారు. గురువారం ఉదయాదిత్య భవన్ లో మహిళా,శిశు సంక్షేమ,సంక్షేమ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలలు,అంగన్ వాడీ, శిశు సంరక్షణ కేంద్రాలు సందర్శించి పిల్లల సంక్షేమం, భద్రత, విద్యా సదుపాయాలు ఆరోగ్య పరిరక్షణపై క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టి శిశు విక్రయాలు, బాల్యవివాహాలు జర గకుండా తల్లిదండ్రులకు పూర్తిస్థా యిలో అవగాహన కల్పించాలని అన్నారు. పిల్లలు విద్య పట్ల ఆకర్షి తులై చదువుకుంటే జీవితం బాగుం టుందనెలా వారిని ప్రోత్సహించా లని చెప్పారు.పిల్లల భద్రతపై పాఠ శాల స్థాయిలలో అవగాహన కార్య క్రమాలు నిర్వహించాలని సూచిం చారు. పాఠశాలల్లో శానిటేషన్, తాగునీరు, మూత్రశాలలు శుభ్రంగా ఉ ంచుకోవాలని, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, వారిని సొంత బిడ్డలా కాపాడుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుంచి అందించే ప్రతిరూపాయ చివరి పిల్లవాడి వరకు అందే విధంగా చూడాలని కోరారు. జిల్లా శిశు సంక్షేమ అధి కారి కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ పీడీ,బి సి సంక్షేమ అధికారి రాజ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి డి టిడి ఓ చత్రు నాయక్, ట్రైబల్ ఆర్ సి ఓ. బలరాం ,డి సి పి ఓ గణేష్,ఎంఈఓ లు అంగన్వా డి టీచర్లు,తదితరులు హాజర య్యారు.

# ఆసీస్‌ను చిత్తు చేసిన టీమిండియా

నాలుగో టీ20లో సూపర్ విక్టరీ
48 పరుగుల తేడాతో విజయం
అద్భుతంగా రాణించిన భారత బౌలర్లు
5 మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో భారత్ ఆధిక్యం
మూడు వికెట్లతో రాణించిన వాషింగ్టన్ సుందర్




క్వీన్స్‌ల్యాండ్‌లోని కరారా ఓవల్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్ 48 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి దూసుకుపోయింది. 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్లలో మిచెల్ మార్ష్ (30-24 బంతుల్లో 4 ఫోర్లు), మాథ్యూ షార్ట్ (25-9 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లు) లు రాణించారు. జోష్ ఇంగ్లిష్ (12), టిమ్ డేవిడ్ (14), జోష్ ఫిలిప్ (10), గ్లెన్ మాక్స్‌వెల్ (2)లు విఫలం అయ్యారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ మూడు వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్, శివమ్ దూబెలు చెరో రెండు వికెట్లు తీశారు. వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా లు తలా ఓ వికెట్ పడగొట్టారు. అంతక ముందు ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ (46-39 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) కొంచెంలో హాఫ్ సెంచరీని చేజార్చుకున్నాడు. అభిషేక్ శర్మ (28-21 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), శివమ్ దూబె (22-18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (20-10 బంతుల్లో 2 సిక్సర్లు) పర్వాలేదనిపించారు. ఇక చివరిలో అక్షర్ పటేల్ (21 నాటౌట్‌బీ 11 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ధాటిగా ఆడాడు. జితేశ్ శర్మ (3), తిలక్ వర్మ (5)లు విఫలం అయ్యారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా, నాథన్ ఎల్లిస్‌లు చెరో మూడు వికెట్లు తీశారు. జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ తలా ఓ వికెట్ సాధించారు. భారత బ్యాటర్లు తడబడ్డారు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(39 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 46) జిడ్డు బ్యాటింగ్‌తో విసిగించడంతో టీమిండియా 168 పరుగుల సాధారణ లక్ష్యం నమోదు చేసింది. నాథన్ ఎల్లిస్(3/21), ఆడమ్ జంపా(3/45) మూడేసి వికెట్లతో భారత పతనాన్ని శాసించారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 167 పరుగులే చేసింది.అభిషేక్ శర్మ(21 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 28), శివమ్ దూబె(18 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 23), సూర్యకుమార్ యాదవ్(10 బంతుల్లో 2 సిక్స్‌లతో 20) దూకుడుగా ఆడే క్రమంలో వికెట్లు పారేసుకున్నారు. చివర్లో అక్షర్ పటేల్(11 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 21 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో భారత్ 160 పరుగుల మార్క్ ధాటింది. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా మూడేసి వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ చెరో వికెట్ పడగొట్టారు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టుకు మెరుగైన ఆరంభమే దక్కింది. కానీ తొలి ఓవర్‌లోనే అభిషేక్ శర్మ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను గ్జేవియర్ బార్ట్‌లెట్ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో అతను దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో అభిషేక్ తనదైన శైలిలో పరుగులు రాబట్టలేకపోయాడు. మరోవైపు పేలవ ఫామ్ ఒత్తిడితో శుభ్‌మన్ గిల్ ఆచితూచి ఆడాడు. దాంతో పవర్ ప్లేలో భారత్ 49 పరుగులే చేసింది. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదిన అభిషేక్ శర్మ అదే ఓవర్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 56 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. బ్యాటింగ్ అవకాశం ఇవ్వాలని శివమ్ దూబేను ఫస్ట్ డౌన్‌లో పంపించగా అతను జాగ్రత్తగా ఆడాడు. క్రీజులో సెట్ అయిన శుభ్‌మన్ గిల్ కూడా ఆచితూచి ఆడటంతో పరుగుల వేగం తగ్గింది. దాంతో ఒత్తిడికి గురైన శివమ్ దూబే ఎదురు దాడికి దిగాడు. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాది జోరు కనబర్చినప్పటికీ.. అతన్ని నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. కెప్టెన్ సూర్య వచ్చిరావడంతో జంపా బౌలింగ్‌లో వరుసగా రెండు భారీ సిక్స్‌లు బాదాడు. అప్పటి వరకు నిదానంగా ఆడిన శుభ్‌మన్ గిల్ కూడా భారీ సిక్సర్ బాది హాఫ్ సెంచరీకి చేరువయ్యాడు. కానీ నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. 39 బంతులాడిన గిల్.. 46 పరుగులే చేశాడు. అతని స్లో బ్యాటింగ్ ఇతర బ్యాటర్లపై ప్రభావం చూపింది. తిలక్ వర్మ(5), జితేశ్ శర్మ(6) అంచనాలు అందుకోకపోగా.. వాషింగ్టన్ సుందర్(12), అర్ష్‌దీప్ సింగ్(0) తీవ్రంగా నిరాశపర్చారు. వరుణ్ చక్రవర్తి సాయంతో అక్షర్ పటేల్(21 నాటౌట్) దూకుడుగా ఆడి పోరాడే లక్ష్యాన్ని అందించాడు. శుభ్‌మన్ గిల్ కాస్త వేగంగా ఆడి ఉంటే టీమిండియా మరో 10-20 పరుగులు అదనంగా చేసి ఉండేది.







## వరల్డ్ కప్ విజేతకు అరుదైన గౌరవం..

మహిళల వన్డే ప్రపంచకప్ 2025 గెలిచి చరిత్ర సృష్టించిన భారత జట్టుపై ప్రస్తుతం ప్రశంసల వర్షం కురుస్తోంది. దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి తొలిసారిగా ఐసీసీ టైటిల్‌ను సొంతం చేసుకున్న టీమ్ ఇండియాలోని క్రీడాకారులకు పలువురు ప్రముఖులు, క్రీడా సంస్థలు బహుమతులను ప్రకటిస్తున్నాయి. ఈ సందర్భంగా బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ భారత జట్టుకు చెందిన స్టార్ వికెట్‌కీపర్-బ్యాటర్ రిచా ఘోష్?కు అరుదైన బహుమతిని ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఆమె అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా గోల్డ్ ప్లేటెడ్ బ్యాట్, బాల్‌ను బహూకరించనున్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు వికెట్‌కీపర్-బ్యాటర్ రిచా ఘోష్, ప్రపంచకప్ విజయంలో తన మెరుపు బ్యాటింగ్‌తో కీలక పాత్ర పోషించారు. ఈ గొప్ప ప్రదర్శనకు గుర్తింపుగా బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ ఆమెను ఘనంగా సన్మానించాలని నిర్ణయించింది. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్, రిచా ఘోష్‌కు గోల్డ్ ప్లేటెడ్ బ్యాట్, బాల్‌ను బహుమతిగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ బంతి, బ్యాట్‌పై భారత పురుషుల జట్టు మాజీ కెప్టెన్, బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ, అలాగే మహిళల క్రికెట్ దిగ్గజ క్రీడాకారిణి ఝులన్ గోస్వామి సంతకాలు చేసి అందించనున్నారు. రిచా ఘోష్‌ను సన్మానించే ఈ నిర్ణయంపై బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ హర్షం వ్యక్తం చేశారు. "రిచా ఘోష్‌ను గౌరవించడం అసోసియేషన్‌కు చాలా గర్వకారణం. ఆమె తన అద్భుత ప్రదర్శనతో బెంగాల్‌కే కాకుండా యావత్ భారతదేశానికి గర్వకారణంగా నిలిచింది," అని గంగూలీ అన్నారు. "రిచా ప్రపంచ వేదికపై అద్భుతమైన ప్రతిభ, సంయమనం, పోరాట స్ఫూర్తిని చూపింది. భారత క్రికెట్‌కు ఆమె చేసిన ఈ గొప్ప సహకారానికి గుర్తుగా, గోల్డ్ ప్లేటెడ్ బ్యాట్, బాల్ అందించడం మా తరపున ఒక చిన్న గౌరవం మాత్రమే" అని గంగూలీ అన్నారు. మహిళల ప్రపంచకప్‌లో రిచా ఘోష్ బ్యాటింగ్ ప్రదర్శన టీమిండియా విజయంలో ముఖ్యమైంది. ఈ టోర్నమెంట్‌లో రిచా 8 ఇన్నింగ్స్‌లలో మొత్తం 235 పరుగులు చేసింది. ఆమె పరుగులు చేసిన విధానం మరింత ముఖ్యం. ఆమె 133.52 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసింది, ఇది ఆ టోర్నమెంట్‌లో ఉత్తమ స్ట్రైక్ రేట్గా నమోదైంది. కీలకమైన మ్యాచ్‌లలో చివర్లో వచ్చి ఆమె బాదిన బౌండరీలు, సిక్సర్లు భారత జట్టుకు ఎన్నో విజయాలను అందించాయి. టోర్నమెంట్‌లో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన టాప్-5 క్రీడాకారులలో రిచా కూడా ఉంది.

## సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసు నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను ఎన్?ఫోర్స్?మెంట్? డైరెక్టరేట్ (ఈడీ)అటాచ్ చేసింది. మొత్తం రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఇటీవల ఇదే కేసులో రైనా, ధావన్ ఈడీ విచారణకు హాజరయ్యారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు '1%ఇదీవ్%' అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు మోసం చేసి రూ.కోట్లు పన్నులు ఎగవేసినట్లు వెల్లడైంది. అందుకే గతంలోనే ఈ ఇద్దరికీ ఆడీ సమన్లు జారీ చేసి, విచారించింది. తాజాగా ఈ ఇద్దరికి చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. అక్రమ బెట్టింగ్ యాప్ 1%ఇదీవ్%కు ధావన్ ప్రమోషన్స్ చేస్తూనే భాగస్వామిగా ఉన్నాడని ఈడీ అనుమానిస్తోంది. ఈ బెట్టింగ్ యాప్?తో ధావన్‌కు ఏం సంబంధం అనే కోణంలో విచారణ చేపట్టింది. ఇందులో భాగంగానే గత సెప్టెంబర్‌లో ఈడీ విచారించి, వాంగ్మూలాన్ని రికార్డ్ చేసింది. అటు బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశాడన్న అభియోగాలపై రైనాను కూడా ఇప్పటికే 8 గంటలకు పైగా విచారించింది. అతడికి కూడా బెట్టింగ్ యాప్స్‌లో షేర్ ఉందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. గత 18ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. వివిధ స్పోర్ట్స్ ఈవెంట్లపై బెట్టింగ్ వేస్తే భారీ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోంది. ఈ ఆటగాళ్ల నుంచి యాప్‌కు సంబంధించిన లావాదేవీలు, ఆర్థిక కార్యకలాపాల గురించి ఈడీ సమాచారాన్ని సేకరించింది. ప్రస్తుతానికైతే ఈ ఇద్దరూ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అయితే 70 భాషల్లో ఈ యాప్ ఉండడం గమనార్హం. అయితే ప్రస్తుతం ఈడీ దర్యాప్తు ప్రారంభ దశలో ఉంది. ఈ అక్రమ యాప్ ప్రమోషన్‌లో లేదా మరేదైనా విధంగానైనా ఆటగాళ్ల పేర్లు లేదా ఫొటోలను ఉపయోగించారా అనే దానిపై ఏజెన్సీ దృష్టి పెట్టింది. వీళ్లతోపాటు ఇదే కేసు విషయంలో యువీ, ఊతప్పకు కూడా ఈడీ నోటీసులిచ్చింది.




## ధోనికి ఇప్పుడే రిటైర్‌మెంట్ అయ్యే ఉద్దేశం లేదు

### సీఎస్‌కే సీఈఓ కాశి విశ్వనాథన్ వెల్లడి

ఎంఎస్ ధోనీ ఫ్యాన్స్‌కు అదిరిపోయే గుడ్‌న్యూస్ ఇది. వచ్చే ఏడాది ఐపీఎల్‌లో ఆడతాడా..? లేదా..? అని ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్న నేపథ్యంలో సీఎస్‌కే సీఈఓ కాశి విశ్వనాథన్ సూపర్ న్యూస్ చెప్పారు. ధోనికి ఇప్పుడే రిటైర్‌మెంట్ అయ్యే ఉద్దేశం లేదని క్లారిటీ ఇచ్చేశారు. ఈ విషయం గురించి తాను కూడా ధోనీతో మాట్లాడతానని తెలిపారు. ఈ సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ గాయంతో తప్పుకోగా.. ఎంఎస్ ధోనీ మరోసారి నాయకత్వ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ఐపీఎల్ చరిత్రలో తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ లీగ్ దశలో చివరి స్థానంలో నిలిచింది. దీంతో ధోని ఐపీఎల్‌కు గుడ్ బై చెబుతాడేమో అని ఫ్యాన్స్ కంగారు పడుతున్న వేళ రిటైర్‌మెంట్‌పై క్లారిటీ రావడం శుభపరిణామం. ధోని కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ 2010, 2011, 2018, 2021, 2023 సీజన్స్‌లో విజేతగా నిలిచింది. అత్యధిక టైటిల్స్ నెగ్గిన కెప్టెన్‌గా రోహిత్ శర్మతో ధోనీ సమంగా ఉన్నాడు. రిటైర్‌మెంట్‌పై కూడా ఇటీవల ధోని ఇటీవల స్పందించాడు. ఐపీఎల్‌కు ఇంకా 4-5 నెలలు సమయం ఉందని.. తాను ఆగిపోయానని చెప్పడం లేదన్నాడు. ఆలోచించడానికి టైమ్ ఉందని.. తరువాత నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. ప్రతి ఏడాది బాడీ ఫిట్‌గా ఉంచేందుకు శాతం ఎక్కువగా కృషి చేయాల్సి ఉంటుందని అన్నాడు. ప్రస్తుతం ఐపీఎల్ ఆడుతున్న వారిలో ధోనీ (44)దే ఎక్కువ వయసు. ఐపీఎల్‌లో 100 మ్యాచ్‌లు గెలిచిన ఏకైక కెప్టెన్‌గా ధోనీ ఉన్నాడు. ధోనీ నాయకత్వంలో చెన్నై చివరిసారిగా 2023లో ఛాంపియన్‌గా నిలిచింది. ధోనీ కెప్టెన్సీలో సీఎస్‌కే 136 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా.. 97 మ్యాచ్‌లలో ఓడిపోయింది. ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్లలో ధోనీ అగ్రస్థానంలో ఉన్నాడు. ఇప్పటివరకు 278 మ్యాచ్‌లు ఆడాడు. 38.30 సగటుతో 5439 పరుగులు చేశాడు. ఇందులో 24 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 47 స్టంపింగ్‌లు, 154 క్యాచ్‌లు తీసుకున్నాడు.

## టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ వేదిక ఖరారు!



భారత్ వేదికగా వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చిలో జరగనున్న పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ వేదిక ఖరారైనట్లు తెలుస్తోంది. దేశంలోనే అతిపెద్ద గ్రౌండ్ అయిన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఫైనల్ వేదికగా ఖరారు చేసినట్లు సమాచారం. మహిళల వన్డే ప్రపంచకప్ 2025 ముగిసిన నేపథ్యంలో టీ20 ప్రపంచకప్ 2026 షెడ్యూల్‌పై ఐసీసీ కసరత్తులు చేస్తోంది. ఈ క్రమంలోనే ఆతిథ్య దేశం అయిన భారత్ వేదికల ఎంపికపై కార్యచరణను మొదలుపెట్టింది. ఫైనల్‌తో సహా లీగ్ మ్యాచ్‌లకు సంబంధించిన వేదికల వివరాలతో కూడిన డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను ఐసీసీకి బీసీసీఐ సమర్పించాల్సి ఉంటుంది. ఈ డ్రాఫ్ట్ షెడ్యూల్‌పై సభ్యదేశాల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని ఐసీసీ మార్పులు చేర్పులు చేస్తుంది. ఆ తర్వాతే షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటిస్తారు. తాజా నివేదికల ప్రకారం ఫిబ్రవరి 6 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచకప్ 2026 జరగనున్నట్లు తెలుస్తోంది. టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి అహ్మదాబాద్, కోల్‌కతా, చెన్నై, ముంబై నగరాలను షార్ట్‌లిస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఒక్కో వేదికగా 6 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇరు దేశాల క్రికెట్ బోర్డుల పరస్పర అంగీకారం కారణంగా పాకిస్థాన్ మ్యాచ్‌లు శ్రీలంక వేదికగా జరగనున్నాయి. శ్రీలంకలోని కొలంబో, పల్లెకెలె, గాలే వేదికగా టీ20 ప్రపంచకప్ 2026 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్ చేరితే తుది పోరుకు కొలంబో ఆతిథ్యం ఇవ్వనుంది. అహ్మదాబాద్‌లో ఫైనల్ అంటే భారత అభిమానులు జంకుతున్నారు. గతంలో ఇదే వేదికగా జరిగిన పురుషుల వన్డే ప్రపంచకప్ 2023లో భారత్ ఓడింది. ఈ టోర్నీలో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన భారత్.. ఫైనల్లో ఆసీస్ చేతిలో మాత్రం ఓటమిపాలైంది. ఈ క్రమంలోనే ఫైనల్‌ను అచ్చొచ్చిన ముంబై వేదికగా నిర్వహించాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ టోర్నీలో మొత్తం 20 జట్లు బరిలోకి దిగుతున్నాయి. గ్రూప్ స్టేజ్‌లో ఐదు జట్ల చొప్పున నాలుగు గ్రూప్‌లు చేయనున్నారు. రౌండ్ రాబిన్ పద్దతిన ప్రతీ జట్టు తమ గ్రూప్‌లోని మిగిలిన జట్లతో తలపడుతుంది. తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్-8కు అర్హత సాధిస్తాయి. సూపర్-8 జట్లను రెండు గ్రూప్‌లుగా విభజిస్తారు. రౌండ్ రాబిన్ పద్దతిలో ప్రతీ జట్టు తమ ప్రత్యర్థితో తలపడుతుంది. రెండు గ్రూప్స్‌లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సెమీఫైనల్లో గెలిచిన జట్లు ఫైనల్ చేరుతాయి. టీ20 ప్రపంచకప్ వేదికలకు సంబంధించిన షార్ట్ లిస్ట్‌లో తెలుగు రాష్ట్రాలకు చెందిన మైదానాలు లేవు. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంతో పాటు వైజాగ్‌లోని ఏసీ-వీడీసీఏ క్రికెట్ స్టేడియాలను ఎంపిక చేయలేదు. దాంతో తెలుగు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు మైదానాలకు మ్యాచ్‌లు కేటాయించాలని కోరుతున్నారు.



## బాక్సాఫీస్ వార్ అన్నది మీడియా సృష్టి

### ఏ సినిమాకు ఏదీ పోటీ కాదన్న అడవి శేష్

బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన పదం అని నటుడు అడివి శేష్ తన అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'డెకాయిట్' మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇదే తేదీన యశ్ నటిస్తోన్న 'టాక్సిక్' కూడా విడుదల కానుంది. దీంతో ఈ రెండు సినిమాల మధ్య బాక్సాఫీస్ వార్ తప్పదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా దీనిపై అడివిశేష్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. టాక్సిక్' సినిమాకు మేం భయపడడం లేదు. నేను ఎప్పుడూ సైలెంట్‌గా వచ్చి హిట్‌ను సొంతం చేసుకుంటాను. ప్రేక్షకులు కనీసం ఊహించని చోట వాళ్లను ఆశ్చర్యపరచడం నా అలవాటు. ఇక ఒకేసారి రెండు సినిమాలు విడుదలై హిట్‌లు సొంతం చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. 2018లో యశ్ నటించిన 'కేజీఎఫ్' షారుక్ 'జీరో' ఒకేసారి విడుదలయ్యాయి. రెండూ ఆదరణ సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు కూడా అంతే మా రెండు చిత్రాలు హిట్ అవుతాయని నాకు నమ్మకం ఉందన్నారు. రెండు సినిమాలు ఒకేరోజు ప్రేక్షకుల ముందుకు వస్తే వాటిలో ఒకటి ఫ్లాప్ అవుతుందనేది పూర్తిగా అసత్యం. ప్రేక్షకులే విజేతను నిర్ణయిస్తారు. 'లగాన్', 'గదర్: ఏక్ ప్రేమ్ కథ' ఒకేసారి వచ్చి రెండూ బ్లాక్‌బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాయి. బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన ఒక పదమంతే. దాన్ని ప్రేక్షకులు పట్టించుకోరు. కథ బాగుంటే అది ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పిస్తుంది. ఆ వారాంతంలో ఏదైనా పండగ వస్తే అప్పుడు మరింత సందడి నెలకొంటుందని అడివి శేష్ చెప్పారు.

## తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన కుంభమేళా మోనాలిసా

సోషల్ మీడియా వచ్చాక చాలామంది ఫేమస్ అవుతున్నారు. తమ టాలెంట్‌తో ముందుకు సాగుతున్నారు. . మహాకుంభమేళాలో దేవుడిని దర్శించుకొని రాకుండా కొంతమంది యూట్యూబర్స్ ఒక పూసలు అమ్మే అమ్మాయిని వీడియోలు తీసి సోషల్ మీడియా సెన్సేషన్ గా మార్చారు. ఆమె మోనాలిసా. కలువ రేకుల్లాంటి కళ్లు.. హీరోయిన్ ను మించిన అందం అంటూ మోనాలసాను ఆకాశానికి ఎత్తారు. ఇక ఆ వీడియోలు వైరల్ గా మారి మోనాలిసా సెలబ్రిటీగా మారడమే కాకుండా హీరోయిన్ గా కూడా ఛాన్స్ దక్కించుకుంది. ఇప్పటికే బాలీవుడ్ డైరెక్టర్ ఆమెను హీరోయిన్ గా చేస్తానని మాట ఇచ్చి తప్పిన విషయం తెల్సిందే. ఆ సినిమా మొదలు కాకముందే ఆగిపోయింది. ఇక ఇప్పుడు మోనాలిసా టాలీవుడ్ కు ఎంట్రీ కూడా ఎంట్రీ ఇచ్చింది. ఇటీవలే ఆమె నటిస్తున్న తొలి తెలుగు సినిమా పూజా కార్యక్రమాలతో మొదలయ్యింది. ఇట్స్ ఓకే గురు, క్రష్ లాంటి సినిమాలతో తెలుగుతెరకు పరిచయమైన హీరో సాయి చరణ్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం లైఫ్. శ్రీను కోటపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను శ్రీ వెంగమాంబ మూవీస్ బ్యానర్ పై అంజయ్య విరిగినేని, ఉష విరిగినేనిలు నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాలో సాయి చరణ్ సరసన మోనాలిసా హీరోయిన్ గా నటిస్తోంది. మంచి కథతో తెరకెక్కుతున్న చిత్రమని, పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే రిలీజ్ కు సిద్ధమవుతుందని తెలుస్తోంది. ఈ సినిమా కొద్దిగా పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా మోనాలిసాను తెలుగులో ఆపడం ఎవరితరం కాదు. మరి ఈ పూసలు అమ్ముకొనే పిల్ల తెలుగు హీరోయిన్ గా సెట్ అవుతుందా లేదా అనేది చూడాలి.



## అక్కడ కూడా ఇక్కడ లాగే అందలం!

ఢిల్లీ బ్యూటీ రాశీఖన్నా ప్రయాణం టాలీవుడ్, కోలీవుడ్ లో ఎలా సాగిందో చెప్పాల్సిన పనిలేదు. రాశీఖన్నాకి వచ్చినన్నీ అవకాశాలు మరే నటికి రాలేదు. జయాపజయాలతో సంబంధం లేకుండా అమ్మడు రెండు భాషల్లోనూ అవకాశాలు అందుకుంది. మీడియం హీరోలకు పర్ఫెక్ట్ జోడీగా సెట్ అయింది. కానీ ఫలితాలు మాత్రం కను చూపుఎ మేర ఎక్కడా కనిపించవు. అవకాశాలు అందుకున్నంత వేగంగా అమ్మడి ఖాతాలో విజయాలైతే నమోదు కాలేదు. ఈ విషయంలో రాశీఖన్నా ఎంతో లక్కీ. సాధారణంగా విజయాలు ఉంటే తప్ప అవకాశాలు రావు . కానీ రాశీకి విజయాలులేకపోయినా అవకాశాలు వచ్చాయి. టాలీవుడ్ లో వచ్చినంత కాలం అలాగే ఛాన్సులొచ్చాయి. ఇదే సన్నివేశాన్ని కోలీవుడ్ లో కూడా చూపించింది. ఇలా ఇన్ని అవకాశాలు ఎలా సాధ్యమంటే? ప్రతిభతో దక్కించుకుందా? అంటే అమ్మడు గొప్ప పెర్ఫార్మర్ కూడా కాదు. ఎలాంటి పాత్ర అయినా ఒకేలా నటిస్తుందనే విమర్శ తొలి నుంచి ఉంది. అన్ని సినిమాల్లో నటించిన అనుభవం ఉన్నా? పాత్రలో ఎలాంటి వైవిధ్యత చూపించని ప్రదర్శన ఇస్తుంది. అయినా అవకాశాలు అందుకుందంటే ? కారణం లక్ అనే చెప్పాలి. అయితే ఇదంతా రెండు..మూడేళ్ల క్రితం నాటి కథ. ప్రస్తుతం తెలుగు, తమిళ్ లో అమ్మడికి పెద్దగా అవకాశాలు రాలేదు. దీంతో ఈ గ్యాప్ లో బాలీవుడ్ లోనే ఎక్కువ సినిమాలు చేస్తోంది. అయితే అక్కడ కూడా ఇక్కడ లాగే అమ్మడిని అందలం ఎక్కిస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో ఓ రెండు..మూడు సినిమాలు చేస్తోంది. 120 'బహదూర్ ' , -తాల్కన్ మెయిన్ ఏక్-, - బ్రిడ్జి- చిత్రాల్లో నటిస్తోంది. ఆన్ సెట్స్ లో ఉన్న చిత్రాలివి. అన్ని పనులు పూర్తి చేసుకుని వచ్చే ఏడాది రిలీజ్ కానున్నాయి.



## ఎస్ఎస్ఎంబి 29 మూవీపై వీడిన ఉత్కంఠ

15న గ్రాండ్ ఈవెంట్ నిర్వహిస్తున్న రాజమౌళి

ఇప్పుడు అంతటా మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న'ఎస్ఎస్ఎంబి 29' గురించే చర్చ. ఈ నెలలో సినిమాకు సంబంధించి పెద్ద అప్డేట్ ఇస్తా అని రాజమౌళి ప్రకటించిన నేపథ్యంలో కొన్ని రోజులుగా నెట్టింట ఈ సినిమా పై చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే సినిమా టైటిల్ వదులుతార లేక మహేష్ బాబు లుక్ రివీల్ చేస్తారా అని అభిమానులు ఆతురతగా ఎదురు చూస్తున్నారు. అయితే దీని కోసం రాజమౌళి పెద్ద ఈవెంట్ ప్లాన్ చేసారు. ఈ విషయాన్నీ అయన తనయుడు కార్తికేయ అధికారికంగా ప్రకటించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ నెల 15న ఈవెంట్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పోస్టు చేశారు. అలాగే ఈ సినిమా ఈవెంట్ ను 'జియో హాట్‌స్టార్' ఓటీటీ లో స్ట్రీమింగ్ కానుందంటూ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో తన ట్వీట్‌కు ఓటీటీ సంస్థ ఖాతాను కార్తికేయ ట్యాగ్ చేయడంతో దీనిపై క్లారిటీ వచ్చింది. జియోహాట్ స్టార్ ఈ వీడియోను పోస్టు చేస్తూ ఇండియాలో 'ఎస్ఎస్ఎంబి 29' ఈవెంట్ తమ ఓటీటీలోనే స్ట్రీమింగ్ అవుతుందని తెలిపింది.



## ముదిరిన మంగళసూత్రం వివాదం

### గాయని చిన్మయిపై అసభ్య ట్రోల్స్

### నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్‌కు ఫిర్యాదు

ప్రముఖ సినీ గాయని చిన్మయి శ్రీపాద మరోసారి సోషల్ మీడియాలో ట్రోలింగ్ బారిన పడింది. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు తనను, తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ఆమె హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లింది. చిన్మయి చేసిన ఫిర్యాదు ప్రకారం సోషల్ మీడియాలో కొంతమంది వ్యక్తులు చాటింగ్ ద్వారా తనను ఉద్దేశిస్తూ రాయడానికి వీలు లేని అసభ్య పదాలతో వేధిస్తున్నారు. తాను సాధారణంగా ట్రోలింగ్‌ను పట్టించుకోనప్పటికీ, ఈసారి ట్రోలర్స్ తన పిల్లలను కూడా ట్రోలింగ్‌లోకి లాగి, వారు చనిపోవాలని కోరుకుంటున్నట్లు వ్యాఖ్యానించడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ముఖ్యంగా, 'మంగళసూత్రం' ధరించడం గురించి తన భర్త, నటుడు రాహుల్ రవీంద్రన్ ఇటీవల చేసిన కామెంట్స్‌పై ఒక యువకుడు అసభ్యంగా ట్రోల్ చేయడాన్ని చిన్మయి పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే చిన్మయి ఫిర్యాదుపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ తక్షణమే స్పందించారు. ఈ విషయంపై వెంటనే స్పందించాలంటూ సైబర్ క్రైమ్ పోలీసులతో పాటు హైదారాబాద్ పోలీసులను ఆదేశించాడు. సింగర్ చిన్మయి భర్త, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ ప్రస్తుతం తన తాజా చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా ఇటీవల ఒక మీడియా ఇంటర్వ్యూలో 'మంగళసూత్రం' గురించి మాట్లాడుతూ, 'మంగళసూత్రం ధరించాలా? వద్దా? అనేది పూర్తిగా తన భార్య చిన్మయి నిర్ణయం అని. ఆ విషయంలో ఆమెను తాను బలవంతం చేయను అని వ్యాఖ్యానించారు. అయితే రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారి తీశాయి. కొందరూ వ్యాఖ్యలపై రాహుల్‌కి మద్దతునిస్తుండగా.. మరికొందరూ.. హిందు ధర్మాన్ని కించపరుస్తున్నారంటూ చిన్మయి-రాహుల్ దంపతులను టాగట్ చేసి విమర్శించడం మొదలుపెట్టారు. అయితే ఈ వివాదంలో చివరకు పిల్లల వరకు వెళ్లి ట్రోల్ చేయడంతో చిన్మయి పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చింది.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA